నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం 25 జనవరి 2026
పేజీలు 8

మటన్ సామాన్యుడి వంటగదికి దూరమవుతుండగా, బాయిలర్ చికెన్ ధరలు రోజుకో మెట్టు ఎక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో నాన్‌వెజ్ ప్రియుల చూపు ఇప్పుడు నాటుకోళ్లపై పడింది. ధరలు భారీగానే ఉన్నా, రుచి.. ఆరోగ్యం.. సంప్రదాయ వంటకాల మీద ఉన్న ప్రేమతో కొనుగోలుదారులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఆదివారం వస్తే చాలు.. మార్కెట్లన్నీ నాటుకోళ్లతో కిక్కిరిసిపోతున్నాయి. ఇదే ఇప్పుడు నగరాల నుంచి గ్రామాల దాకా కనిపిస్తున్న కొత్త ఫుడ్ ట్రెండ్.



సండే స్పెషల్ ఫోకస్

# మటన్ మంట బాయిలర్ భారం నాటుకోడి ట్రెండ్

- ధర ఎంతైనా.. రుచే ముఖ్యమంటున్న నాన్‌వెజ్ ప్రియులు
- ఆదివారం వచ్చిందంటే చాలు నాటుకోళ్ల మార్కెట్ కిటకిట
- మటన్ ధర పెరగడంతో చికెన్ ప్లేట్లో మారుతున్న రుచులు
- రూ.700 దాటినా నాటుకోడికి తగ్గని డిమాండ్
- ఆరోగ్యం.. రుచి.. సంప్రదాయం మూడు కారణాలతో నాటుకోడి జోరు

సూర్యప్రతినిధి, ఒంగోలు

మటన్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాయిలర్ చికెన్ ధరలు కూడా గత కొన్ని నెలలుగా క్రమంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నాన్‌వెజ్ ప్రియులు కొత్త ప్రత్యామ్నాయాన్ని వెతుక్కుంటున్నారు. ఆ ప్రత్యామ్నాయం ఇప్పుడు నాటుకోడిగా మారింది. ఇంత వరకు పండుగలకో,

మిగతా 6లో

# అక్షరం ద్వారానే అభివృద్ధి సాధ్యం

## అద్దంకిలో 6,500 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
## పాఠశాల విద్యకు ప్రథమ ప్రాధాన్యం
## మంత్రి లోకేష్ చొరవతో విద్యారంగంలో వినూత్న మార్పులు
## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్‌గా తయారు కానుందని రాష్ట్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం



మండలంలోని కూకట్లపల్లి ఉన్నత పాఠశాలలో 113 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్షరం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నిత్య నూతన విధానాలతో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థిని గ్లోబల్ విద్యార్థిగా మార్చడమే లక్ష్యంగా నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అక్షరం నేర్చుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్రంలోని ప్రతి పల్లెసీమ ప్రగతిని సాధించడం ద్వారా మహాకూటమి ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా




తీర్చిదిద్దుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి అండదండలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో విద్యార్థులకు సైకిల్ పంపిణీకి శ్రీకారం చుట్టామని, తనవంతు బాధ్యతగా కిషోర్

మిగతా 6లో






## ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం: మంత్రి అనగాని సత్యప్రసాద్

4 లో...

# రోడ్ల వెంట వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హెచ్చరిక
## ఓఎంసి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర





ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని రోడ్ల వెంట ఎక్కడైనా వ్యర్థాలను పడేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు హెచ్చరించారు. ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో కొంతమంది సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలను అక్రమంగా పడేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ప్రమాదమని హెచ్చరించారు. అలాంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించే సెప్టిక్ ట్యాంకు వాహనాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు

మిగతా 8లో



# విజయవాడలో ఏపి అమరావతి జేఏసి రాష్ట్ర మహాసభ

## ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలి
## ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
## ఏపి అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడి

8 లో...

# పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవితం

## స్వచ్ఛ సమాజ నిర్మాణంలో మనందరం భాగస్వాములు కావాలి
## 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'లో కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే బీఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఆత్మ గౌరవాన్ని ఇచ్చేది శుభ్రత మాత్రమేనని, ఆ శుభ్రతను ప్రతి ఒక్కరూ పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రథాన్ని, మద్దిపాడు రైతు

మిగతా 8లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పిట్టలవానిపాలెంలో స్వచ్ఛరథం ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం వాహనాన్ని పిట్టలవానిపాలెం మండలం పిట్టలవానిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూసుపరిపాలనకు నిదర్శనం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించడం. ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే, ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛ రథం ప్రగతి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటికి ప్రతిగా నిత్యవసర సరుకులను అందించే స్వచ్ఛ రథం పథకాన్ని ప్రారంభించామని, ప్రజల నుంచి సేకరించి అందుకు ప్రతిగా కొబ్బరి నూనె,సర్ఫ్, షాంపూలు, నూనె,గోధుమ పిండి, మినపప్పు,వంటి 12 రకాల సరుకులను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. కేజీ పాత ఇనుము రూ 20,పేపర్లు రూ 15,పుస్తకాలు రూ 10, అట్టపెట్టలు ప్లాస్టిక్ సీసాలు రూ20,స్టీలు వస్తువులు రూ 20, అల్యూమినియం రూ 120,గాజు సీసా రూ 2 చొప్పున కొనుగోలు చేసి వస్తూ మార్పిడి విధానం కావాలని కోరు కునే వారికి కొబ్బరి నూనె,సబ్బులు, ఉల్లిపా యలు, కంది పప్పు, గోధుమ పిండి,ఇలా పలు రకాల నిత్యవసర సరుకులు అందిస్తారన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు మహ మ్మద్ అఫ్జల్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు, వెంకటపతి రాజు, రవి వర్మ రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాంపట్నం నాగరాజు, మండే రమేష్, మండే విజయ్, సలీం, చేబ్రోలు రాజేష్, డేగల శ్రీనివాస్ రెడ్డి, ఖాసిం, వెంకట రామయ్య, అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ ముఖ మండపానికి రూ.1,00,116 విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ముఖ మండపం నిర్మాణానికి రూ.1,00,116 విరాళాన్ని అందించారు. అద్దంకి పట్టణంలోని కొత్త దామవారిపాలెం కు చెందిన దామా రామారావు, పద్మావతి దంపతులు 1,00,116 రూపాయల నగదును సహాయ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు, చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు లకు శనివారం అందించారు. అనంతరం దాతలను సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందించారు.



## ప్రభుత్వ ఆదేశాలతో పశు ఆరోగ్య శిబిరాలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కామినేని వారి పాలెం,కనగాల గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు పశు వైద్య అధికారులు శనివారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. పశువులకు ఎటువంటి అనారోగ్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మందులు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, యూనిట్ ఇం చార్జ ఈ ఊరి దుర్గాప్రసాద్, బలగాని రామారావు, యామిని, రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈడే

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు ఆధ్వర్యంలో ఈసీసీఈడే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 3- 6 సంవత్సరాల పిల్లలకు ప్రీ-స్కూల్ విద్య మరియు సమగ్ర అభివృద్ధి పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు జాతీయ బాలికా దినోత్సవం బాల్య వివాహ ముక్త్ కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్ పరిశీలన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఆకలి తీర్చే అన్నపూర్ణగా వెలసిన అన్నా క్యాంటీన్ నందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. అన్నా క్యాంటీన్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా శుభ్రంగా ఉండేలా అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి అక్కడే ప్రజలతో కలిసిభోజనం చేశారు. రూ.5లతో రుచికరమైన భోజనం అందిస్తున్న తరుణంలో నేటి నుంచి ప్రతి శనివారం భోజనంతో పాటు స్వీట్ కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొల్లూరులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా,మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం కొల్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కొల్లూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ, ఆదాయ,పింఛన్లు, గృహ నిర్మాణం, మౌలిక వసతులు తదితర సమస్య లను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటిని త్వరి తగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశిం చారు.ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా పరిష్కారం కావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చేతుల పరిశుభ్రతపై అవగాహన

కొరిశపాడు, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఎంఎం సత్యవతి, సానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఏబీఆర్ కళాశాల ఏర్పాటు చసిన కార్యక్రమంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు ఎంపీ కృష్ణ ప్రసాద్ జిల్లా ప్రత్యేక అధికారి మల్లికార్జున్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్లు శుభాకాంక్షలు తెలిపి బాలికలు అన్ని రంగాలలో ముందుండి రాష్ట్ర దిక్సూచిగా ఎదగాలని ఆకాంక్షించారు ప్రభుత్వం బాలికలకు సమాజంలో ఎలాంటి అసమానతలు కళాశాల వద్ద ర్యాగింగ్ లాంటివి జరగకుండా తగు చర్యలు తీసుకొని వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ విజయమ్మ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ నాదిక్, డాక్టర్ షాహిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికల పరిరక్షణతోనే దేశ భవిష్యత్తు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: బాలికలకు విద్యాహక్కు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, లైంగిక వేధింపుల నుండి రక్షణ వంటివి బాలికలపై జరుగుతున్న వివక్షతను నిర్మూలించి వారి అభివృద్ధికి అనుకూల వాతావరం కల్పించాల్సిన అవసరం మరి అందరిపై ఉందని తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి. సుబ్బయ్య తెలియజేశారు. నేషనల్ గర్ల్ చైల్డ్ రైట్స్ డే ను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన తాళ్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడి నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.అరోన్ మిల్టన్ మాట్లాడుతూ బాలికలు దేశ భవిష్యత్తు అని, వారికి సమాన అవకాశాలు కల్పనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, బాలికల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ శాఖలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమిష్టిగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ బ్రహ్మానాయుడు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రావణి శాంతి ప్రియ, అక్కబాబు,నారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యపానంతో ప్రాణాలకు ముప్పు



నగరం, మేజర్ న్యూస్: ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కేర్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని అల్లపర్రు శివారు కట్టవ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, ఆల్కాహాలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను, అక్రమ రవాణా, దుర్వినియోగం వివరించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణాలాంటి సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 9490455 59 9లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మని తెలిపారు. సమావేశంలో విఆర్ఓ ఎం. వినూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహ్మ తుల్లా బేగ్, మహిళా పోలీసు హిమబిందు, సచివాలయ, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగండ్లలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం నాగండ్లలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన ఇస్కేపల్లి వెంకటరామరాజు (67) మృతి చెందగా నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీకి సమాచారం అందించారు. దీంతో గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ శివాని, అనూషల బృందం నాగండ్లకు వచ్చి వెంకటరామరాజు కార్నియాలను సేకరించారు. రోటరీ ఆధ్వర్యంలో 730 వ నేత్రదానం జరిగిందని కమిటి సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు వివరించారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య కస్తూరి, కుమారుడు వీరాంజనేయులు, కుమార్తె సుజాత, రామకృష్ణంరాజు, రోజా,కుటుంబ సభ్యులను రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, అలవల రాఘవరెడ్డి, కోశా ధికారి గోరంట్ల నాగేశ్వరరావులు అభినందించారు.



## మార్చి 31లోగా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి: కమిషనర్

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో మార్చి 31 నాటికి వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని నగర కమిషనర్ మారుతీరావు సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన సచివాలయ కార్యదర్శులు మరియు మునిసిపల్ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి సమయం దగ్గర పడుతున్నందున, నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలంటే పన్నుల వసూలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో మునిసిపల్ మేనేజర్ షేక్షావలి, వివిధ వార్డుల సచివాలయ కార్యదర్శులు మరియు ఇతర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగుతున్న పశు వైద్య శిబిరాలు

కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని పమిడిపాడు గ్రామంలో శనివారం అద్దంకి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బ్రహ్మయ్య తన సిబ్బందితో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రైతులతో డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఈనెల 31 వ తారీకు వరకు ఈ ఆరోగ్య శిబిరాలను తమ సిబ్బంది నిర్వహిస్తారు అన్నారు. గొర్రెలు మేకలు పశువులను పరీక్షించి వాటికి సోకిన వ్యాధులను గుర్తిస్తామన్నారు. ఆ వ్యాధుల చికిత్సకై అవసరమైన మందులు, సలహాలు అందిస్తామని, గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని రైతుల పశువులను పరీక్షించి వాటి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని రైతులకు వ్యాధుల నివారణకైతగు సలహాలు ఇచ్చారు. మేకలు, గొర్రెలు, దూడలకు నట్టల నివారణకై మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఆయనతోపాటు కొరిసపాడు పశు వైద్యాధికారి ఎం రాంబాబు సిబ్బంది అనిత ,శ్రీను ,రాజేశ్వరి, వినోద్ ,విజయ్, ప్రియాంకలతోపాటు గ్రామ లోని రైతులు పాల్గొన్నారు.

## నేడు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు

కొరిశపాడు మేజర్‌న్యూస్: ఆదివారం నాడు స్థానిక దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వడ్లమూడి సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 5 గంటలకు స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకము అమ్మవారికి లలితా సహస్రనామ కుంకుమార్చన పూజలు నవగ్రహ హోమాలు నిర్వహించనున్నట్లు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## ఇంటి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి

కొరిశపాడు మేజర్‌న్యూస్: మేదరమెట్ల మేజర్ గ్రామ పంచాయతీలో నివసిస్తున్న ప్రజలు తమ ఇంటికి సంబంధించిన ఇంటి పన్నులను త్వరితగతిన చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్ ప్రజలను కోరారు గ్రామ సచివాలయంలో పనిచేయు వేళలో తమ ఇంటి పన్నును చెల్లించుకోవచ్చునని ఆయన తెలియ జేశారు.

# పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పారిశుధ్య విప్లవంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులు, పాఠశాలలు బహిరంగ ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వార్డులలో ప్రజలు, మహిళలు, యువతతో కలిసి అధికారులు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని, పారిశుధ్యం పట్ల బాధ్యతగా ఉంటామని అందరూ ప్రమాణం చేశారు. విద్యార్థులే రేపటి పౌరులనే ఉద్దేశంతో పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ మారుతీరావు పాల్గొని మాట్లాడుతూ పట్టణాన్ని రోగ రహితంగా, పరిశుభ్రంగా




తీర్చిదిద్దడమే ఎస్ఏఎస్ఏ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, వీరిశెట్టి సురేష్, నగర పంచాయతీ ఉద్యోగ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముప్పవరం భూసమస్యకు మంత్రి గొట్టిపాటి పరిష్కారం

**గరిమిడి జగన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ జాబితాలోకి భూములు**

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామంలోని గ్రామ ప్రజల భూసమస్య పరిష్కరించాలని మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిషేధిత భూముల జాబితాలో ఉన్నందున క్రయ విక్రియాలు జరుగుటలేదని , ముప్పవరం గ్రామ కంఠం నుంచి తొలగించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమిడి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు సమస్యను విన్నవించారు. 2015 నుండి గ్రామకంఠం నిషేధిత భూముల సర్వే నెంబర్ 247 ఉన్న 11.40 ఎకరాలు గత 14 సంవత్సరాలుగా అమ్మకాలు కొనుగోలు జరగడం లేదని,గ్రామ ప్రజలు ఇబ్బందుల్లో క్రయ విక్రయాలు సాదా అగ్రిమెంట్లు ద్వారా జరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని, రిజిస్ట్రేషన్లు జరగనందున ప్రభుత్వానికి రెవెన్యూ ఆదాయమునకు గండి పడింది అని సమస్యను గరిమిడి జగన్, మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ తాసిల్దార్ సింగారావుకు సమస్యను వెంటనే పరిష్కరించమని ఆదేశించారు. తాసిల్దార్ సమస్యను జిల్లా కలెక్టర్ పి.రాజబాబుకు దృష్టికి తీసుకువెళ్లగా నివేదికను పంపించమని ఆదేశించిగా తాసిల్దార్ అద్దంకి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ద్వారా నివేదికను పంపించారు. ప్రస్తుతం ఫైల్ కలెక్టర్ వద్ద ఉన్నదని మంత్రి రవికుమార్ ఆదేశాలతో ముప్పువరం గ్రామస్తుల సమస్యను త్వరలోనే పరిష్కారం అవుతుంది అని అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహనరావు తెలిపారు. దీంతో ముప్పవరం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను తొలగిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు , నాయకులు గరిమిడి జగన్ మోహన్ రావుకు సమస్యను సత్వరంగా పరిష్కరించిన తాసిల్దార్ సింగారావు కు ముప్పువరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎంపిడివో




పంగులూరు, మేజర్ న్యూస్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కే.స్వరూపరాణి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పంగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వరూప రాణి మాట్లాడుతూ, హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బహి రంగ మల, మూత్ర విసర్జన, చేయుట వలన అనర్థాల గురించి ,హ్యాండ్ వాష్ ,టాయిలెట్ వినియోగం గురించి అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని అప్పుడే అందరి ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సింగారావు, ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవోలు సుమంత్, శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి డి. సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణ, ఏపిఎం కోటేశ్వరరావు, ఏపీఓ కే .సంతోషం. మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శిరీష, స్కూలు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణ కోటికి జీవనాధారం మొక్కలు: ఎంపిపి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాణ కోటికి జీవనాధారం మొక్కలు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెద్ద చేస్తే పర్యావరణ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన అన్నారు. జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, మాట్లాడుతూ మొక్కలు ఏ విధంగా అయితే మనం నాటుతామో అదేవిధంగా వాటిని సంరక్షణ బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీఓ పి.అజిత, ఎంఈఓ జి.సుబ్బయ్య ఏపిఎం దేవరాజ్, డిప్యూటీ ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, పిన్నిక రమేష్, ఐ.శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, పంచాయతీ కార్యదర్శి షహనాజ్ బేగం, మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏ.మారుతిరావును శనివారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఆయనను కలిసిన వారిలో శివాలయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, పొదిలి ఏఎంసీ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి ఉన్నారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిలి పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన కమిషనర్ మారుతిరావు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ నగర పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

## పంట నమోదు నూరు శాతం జరగాలి

**జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ఈ-పంట యాప్‌ను నవీకరణ చేయడం ఖరిగిందని, రైతులందరు నూరు శాతం నమోదు చేయించుకోవాలని వి.వి.ఎలు త్వరగా ప్రక్రియను పూర్తి చేయులని జిల్లా వ్యవసాయధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని విఠలాపురం, తాళ్ళూరు గ్రామాల్లో క్షేత్ర సందర్శనలో బాగంగా రైతులతో మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా పంట నమూదు వివరాలు పరిశీలించుకోవచ్చని, ఫిర్యాదులు చేసే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు పంట నమోదు వివరాల ముందురోజు, నమోదు తరువాత యస్.యం.ఎస్ ద్వారా సమచారం పంపడం జరుగుతుందని, పంట సాగు వివరాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా విశ్లేషణ చేయుడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఓ ప్రసాదరావు, వి.ఎ.ఎ సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

## నేడు ముప్పవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం



పంగులూరు, మేజర్ న్యూస్: ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారిచే ముప్పవరం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్‌రావు, జేవీ పాలెం సొసైటీ అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మానందం తెలిపారు. ఆదివారం మండలంలోని ముప్పవరం గ్రామపంచాయతీ ప్రక్కన ఉన్న సొసైటీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెకు సంబంధించి అన్ని టెస్టులు ఉచితంగా చేస్తారని, జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు జగన్మోహన్ రావు, బ్రహ్మానందం కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న యువ మంత్రి లోకేష్

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాలకు బాసటగా నిలిచే విధంగా విద్య వ్యవస్థలో అనేక మార్పులు యువ మంత్రి నారా లోకేష్ తీసుకు వస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు అనంతరం మంత్రి అనగాని మాట్లాడుతూ రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడంతో త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ఈ మేరకు రూ 29లక్షల నిధులతో ఆధునీకరించిన తరగతి గదులు, ల్యాబ్‌లు, టాయ్‌లెట్స్, గార్డెనింగ్‌ను ప్రారంభించడం నాకు సంతోషాన్ని కలిగించిందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమికృషి చేస్తోందని మంత్రి తెలిపారు.



## ప్రతి బాలిక ఉన్నత చదువులు అభ్యసించాలి: మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి బాలిక ఉన్నత చదువులను అభ్యసించి అన్ని రంగాలలో ముందు ఉశీడాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. శనివారం స్థానిక ఏ బి ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం 4 నెలల లోపు బాలికల తల్లులకు బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ జిల్లా ప్రత్యేక అధికారి బిసి వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జున జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లు సత్కారశీ చేసి వారికి జామ చెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ మొక్కలను తమ ఇంటి పెరటిలో నాటి బాలికలను ఎలా ప్రేమతో పెంచుతారో అలాగే ఈ మొక్కలను కూడా సంరక్షించాలనే సందేశాన్ని అందజేశారు. బాల్ వివాహ ముక్త్ భారత్ అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించగా అదేవిధంగా షాట్‌పుట్, క్యారమ్స్ వంటి క్రీడా పోటీలు కూడా నిర్వహించబడ్డాయి. పోటీల్లో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆర్డీవో శ్రీమతి రమాలక్ష్మి ,డిడబ్ల్యూసీడబ్ల్యూ ఈఓ రాధా మాధవి, జిల్లా స్థాయి అధికారులు,సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ధ్వజస్తంభ స్థాపన

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవనకొండ కొండపై వెలసిన నవ నరసింహ స్వామి దేవస్థానానికి ధ్వజస్తంభ స్థాపన నిర్మాణం అత్యంత వైభవంగా జరిగింది. ఫిబ్రవరిలో జరిగే ఈ లక్ష్మీనరసింహస్వామి తిరుణాల జరుగుతుంది. గత కొన్ని సంవత్సరాల నుండి కొండపై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామిని ఆలయ పూజారి శేష భట్టాచారి భక్తుల సౌకర్యార్థం బాల నరసింహ స్వామిని కొండ కింద నిర్మించి కొండ మొత్తం శుభ్రం చేసి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఈ సంవత్సరం జరిగే తిరునాళ్లకు నవ నరసింహ స్వామి దీక్షలు కూడా ఇవ్వటం జరుగుతుందని ధ్వజస్తంభ నిర్మాణ సమయంలో ఆయన తెలిపారు. ప్రాచీన కాలం నుండి బయ్యారం పెద్దారం దేకనకొండ కురిచేడు మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజిస్తూఉంటారు.

# ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం: మంత్రి అనగాని సత్యప్రసాద్







రేపల్లె, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా 4 వ శనివారం ఉదయం బాపట్ల జిల్లా,రేపల్లె మండలం కేంద్రం నందు ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి మల్లిఖార్జున,బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక సభ ప్యాన్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలసి పాల్గొన్నారు. స్వర్ణద్ర– స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా రేపల్లె మండల కేంద్రం రాజ్యలక్ష్మి థియేటర్ రోడ్డు నుండి ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛందంగా ఉంచాలని ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛంద్ర ఉంచాలని ఉద్దేశంతో 2025 జనవరి నుండి రాష్ట్రములో ప్రతినెల మూడో శనివారమును స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడ ఒకచోట స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి, వివిధ దేశాల నుండి వచ్చే బౌద్ధ మతస్థులు కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రూ. 20 కోట్లు నిధులు మంజూరు కు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ప్రతి నెల3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ కొత్త సంవత్సరంలో జీరో గ్యాస్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, రేపల్లె మండలం ఆర్డీఓ యన్.రామలక్ష్మి, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డ్వామా పి డి.విజయలక్ష్మి, డి పి ఓ.బి సి సంక్షేమ శాఖ డి డి శివలీలా,డి ఆర్డీఏ పి డి.సింగయ్య,సి పి ఓ.ఏ.ఎస్.రాజు,మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ,గూడపాటి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు,కళాశాలలు పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో వివిధ నిధుల క్రింద మంజూరైన రూ.2 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శనివారం పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. పట్టణంలోని 3, 8, 12, 13, 26 వార్డులలో రూ. 2 కోట్ల నిధులతో నిర్మించిన నూతన సీసీ రోడ్లు, డ్రైన్లు, ఆధునికరించిన పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రోడ్లు పారిశుద్ధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రేపల్లె ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ, సురక్షిత తాగునీరు, ఆహ్లాదకరమైన పార్క్‌లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు,కృష్ణ పశ్చిమ బెల్ట్ ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు, మంత్రి సోదరులు శివప్రసాద్, గూడపాటి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేక రామకృష్ణ, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పంతాన్ని సాయికుమార్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట ఎస్టీ కాలనీలో ఐటీసీ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సర్పంచ్ బసవయ్య నాయుడు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. కుళాయి తిప్పి, మహిళామణులకు బిందెలతో నీళ్లు అందించారు. అనంతరం అక్కడే కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం, ఐటీసీ సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రెండు మూడు ఏళ్లలో నియోజకవర్గంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు తర్వాత లోకేష్ పెద్దదిక్కుగా మారారని ఆయన కొని యాడారు. కేక్ కటింగ్ అనంతరం మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 35 మందికీ 14వ విడతగా మంజూరు అయిన, రూ,26,53,244లు ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 847 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 7,47,19, 560లు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభు త్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని న్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్పష్టం చేశారు. కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామ పరిధిలో సాగు చేస్తున్న మిర్చి పంటను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర స్వయంగా పరిశీలించారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారాల దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా పొలాల్లోనే రైతులతో ముఖాముఖి చర్చ జరిపి, పంట దిగుబడులు, సాగు వ్యయాలు, మార్కెట్ ధరలు, ఎరువులు, పురుగుమందుల లభ్యత, నీటి సమస్యలు తదితర అంశాలపై వివరంగా తెలుసుకున్నారు.మిర్చి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్న ఎమ్మెల్యే, రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. సాగుకు సంబం ధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తో పాటు అవసరమైతే ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# చెట్లు నాటడం కాదు వాటిని సంరక్షించాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర






కనిగిరి, మేజర్న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించేదుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కార్యాలయం నుండి ఎం.ఎస్.ఆర్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ప్రజలు తమకు చెందిన ఖాళీ స్థలాలతో పాటు, పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నాటిన ప్రతీ మొక్క ఎదిగేంతవరకు బాధ్యత వహించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే సునామి ,కరోనా వంటి విపత్తులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. వేసవికాలంలో సేద తీర్చుకునేందుకు మొక్కలు పెద్దవిగా మారి ఎంతో ఆసరాగా మారుతాయని అన్నారు. ప్రతీ ఉద్యోగి, వ్యక్తి నిత్యజీవితంలో కొనసాగించే విధులతో పాటు మొక్కలు నాటాలని సంకల్పం తీసుకొని చర్యలు చేపట్టాలని యువతను, ఉద్యోగులను, ప్రజలను కోరారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ బదులు గుడ్డ, నార సంచులను వాడాలని సూచించారు. అనంతరం నాజ్ సెంటర్ వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ కేశవర్ధన్ రెడ్డి, అటవీశాఖాధికారి తుమ్మా మహేశ్వరరెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షుల షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, పట్టణ ఉపాధ్యక్షులు కొలిపర్తి మారుతీ కుమార్, ఎన్.ఆంజినాయుడు, గుడిపాటి ఖాదర్, జంషీర్ అహ్మద్, ఏనుగు శ్రీను, బుల్లా బాలబాబు, మేనేజర్ ఐ.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్న్యూస్: ఒంగోలు పార్ల మెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 25, 26వ తేదీల్లో పర్యటిస్తున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 3 గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నివాసంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో జరుగు సమావేశంలో పాల్గొంటారు. 26వ తేదీన ఒంగోలులోని రామ్ నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఉదయం 6.30 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 07.15కి ఒంగోలులో కర్నూలు రోడ్డులోని మిలిటరీ కాంటీన్ వద్ద విశ్రాంత మిలిటరీ ఉద్యోగుల అసోసియేషన్ నిర్వహించు గణతంత్ర దేనోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 7.45కి ఒంగోలులో సివియన్ రీడింగ్ రూము వద్ద కమిటీ సభ్యులు నిర్వహించు గణతంత్ర దేనోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 8.15కి ఒంగోలులో మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద సిబ్బంది నిర్వహించు గణతంత్ర దేనోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 9కి ఒంగోలులో పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించు గణతంత్ర దేనోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 10 గంటలకు ఒంగోలులో గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో జరుగు గణతంత్ర దేనోత్సవ వేడుకలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30కి ఒంగోలులో యంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో ప్రకాశం భవనంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరు ఏర్పాటు చేయు తేనీటి విందు కార్యక్రమంలో పాల్గొంటారు.




## రజక సంఘం నేతలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వం

గిద్దలూరు, మేజర్న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకపాటి బాలచన్నయ్య ఆహ్వానం మేరకు నంద్యాల, గిద్దలూరు నియోజకవర్గ రజక సంఘం నేతలు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి కూటమి ప్రభుత్వం రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి సముచిత స్థానం కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని ఇకపై ఎలాటి ఇబ్బందులు అవమానాలు జరగకుండా సముచిత స్థానం కల్పించాలి అని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి అని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వర్తించాలి అని రజకుల రక్షణ కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వంకు విన్నవించుకుంటూ వినతి పత్రం అందించారు. చివరగా ఎమ్మెల్యేని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మజీరా సీడ్స్ అధినేత స్టేట్ బోర్డ్ మెంబర్ మద్దిలేటి, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, గొప్పాడ మండల ఉపాధ్యక్షుడు మద్దిలేటి, నాగరాజు, తిరుపాలు, నగేష్, సుమంత్, సునీల్, నాగయ్య, గిద్దలూరు రజక అభివృద్ధి సంఘ నాయకులు , పాలకవీటి బాల చెన్నయ్య రజక సంఘం అధ్యక్షులు, సలజాములు ఖాదరయ్య, గుడి అధ్యక్షులు తిమ్మనపల్లి గురవయ్య, ఆరవీటి శివశంకర్, కొమరోలు శ్రీనివాసులు, కొమరోలు సుబ్బారావు అలసందలపల్లి పాండు, అలహాలపల్లి, రామాంజనేయులు సరెడ్డి రెడ్డిపల్లి పెద్ద గురయ్యా చిలక రంగస్వామి, చిలక రమణ, చిలక శ్రీనివాసులు బోయిల పల్లి సురేష్, అలసందడి పల్లి పుల్లయ్య, సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్‌లో తిరుగులేని నాయకుడు పరిటాల రవీంద్ర



బల్లికురవ, మేజర్న్యూస్: మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అర్వపల్లి ఆంజనేయులు ఘన నివాళులు అర్పిస్తున్నారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన నేతగా పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని అర్వపల్లి ప్రశంసించారు. తనను చంపుతారని తెలిసినా ప్రజలకు అండగా నిలబడ్డారని పరిటాల శ్రీరాములు, రవీంద్ర అడుగు జాడల్లో నడుస్తూ వారి కుటుంబం ప్రజలకు అండగా నిలబడుతుంద అన్నారు.

# పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం: కలెక్టర్



ఒంగోలు, మేజర్న్యూస్ : పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు పారిశ్రామిక అభివృద్ధి ప్రభుత్వ సహకారం జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో గతేడాది నవంబర్ విశాఖపట్నంలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రకాశం, మార్కాపురం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ఫ్రభుత్వంతో ఎంఓయులు చేసుకున్న పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో సిబిజీ ప్లాంట్స్ ఏర్పాటుకు భాగస్వామ్య పెట్టుబడుల సదస్సులో ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న అతిరథ్ హోల్డింగ్స్ సంస్థ చైర్మన్ బాలకృష్ణన్‌తో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా గుండ్ల సముద్రం, చీమకుర్తి, దర్శి, పొదిలి ప్రాంతాలలో 20 టన్నుల కెపాసిటీ గల సిబిజీ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, ప్రాజెక్టుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సహాయ, సహకారాలు ఉంటాయని, త్వరితగతిన ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు పనులు వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా ప్రకాశం, మార్కాపురం జిల్లాలో నెలకొల్పే సిబిజి పరిశ్రమలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమలకు అనుకూలంగా ఉండే భూముల సమాచారం అందించాల్సిందిగా కనిగిరి, మార్కాపురం ఆర్‌డిఓలను కలెక్టర్ ఆదేశించారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారు దొనకొండలో 1400 ఎకరాలలో ఏర్పాటు చేసే పరిశ్రమకు సంబంధించిన భూములను త్వరితగతిన పరిశీలించి వారికి అందించాల్సిందిగా ఏపిఐఐసి అధికారులను ఆదేశించారు. నెడ్ క్యాప్ వారిని నోడల్ అధికారులుగా నియమించి పరిశ్రమలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అయినా వెంటనే అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ, ఎస్?హెచ్ ఫుడ్ ప్రాససింగ్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ, సూర్య స్టోన్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్, కామాక్షి బయో గ్యాస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపిఐఐసి, నెడ్ క్యాప్ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

# కొత్త జిల్లాలో తొలి గణతంత్ర వేడుకలు

### ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్న్యూస్: నూతన జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో 26వ తేదీన జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మార్కా పురంలోని ఎస్వికేపి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పెరేడ్ ప్రాంగణాన్ని మరియు భద్రత ఏర్పాటులను జిల్లా ఎస్పీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అధికారుల కూర్చునే ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా జిల్లా స్థాయిలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలు కావడంతో, వాటిని మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచలను తెలియచేసారు. నూతన జిల్లాగా అవతరించిన మార్కాపురంలో తొలి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగడం గర్వకారణమని, అన్ని శాఖల సమన్వ యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ తెలిపారు. అనంతరం జనవరి 26న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్ మరియు ఎన్.సి.సి విభాగాలు నుండి 5 ప్లాటూన్‌లు, ఎఆర్ ఎస్పై సురేష్ పెరేడ్ కమాండర్ గా నిర్వహించిన కవాత్ రిహార్సల్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. రిహార్సల్స్ లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్ ను కూడా పరిశీలించి కవాత్‌ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళు కువలు సూచించారు. వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిధులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో రెట్టించిన ఉత్సాహంతో కవాతు ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, ఆర్ఐ సీతారామరెడ్డి, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదు బాబు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో ఉచిత వై ఫైవ్ సదుపాయం

### ప్రారంభించిన ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్యచౌదరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయంలో ఉచిత వై ఫైవ్ ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి ప్రారంభించారు. గ్రంథాలయానికి వచ్చే స్టూడెంట్స్‌కు పాఠకులకు ఉచితంగా వై ఫైవ్‌ని అందించాలని ముఖ్యఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. సంపూర్ణ కాళహస్తి కాళహస్తి ఫౌండేషన్ వారు ఉచిత వై ఫైవ్‌ని అందిస్తున్నారు. నేటి నుండి విద్యార్థులకు ఉచిత వై ఫైవ్ అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, జీవి శివారెడ్డ గ్రంథాలయ కార్యదర్శి, సంపూర్ణ కాళహస్తి, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రరీ, అభివృద్ధి కమిటీ సభ్యులు, కొత్తపల్లి సోనీ బోను దుర్గ, చల్లా నాగేశ్వరమ్మ, డాక్టర్ మధురశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యం విజయవంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 16వ ఓటర్స్ డే ప్లేడ్జి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్. నిర్మలమని ముఖ్య అతిథిగా ఉపన్యాసం చేస్తూ భారతదేశంలో ఎన్నికల సంఘము రాజ్యాంగం కల్పించిన స్వయం ప్రతిపత్తి సంస్థ అని ఎన్నికల సంఘం ద్వారానే ఓటింగ్ విధానము అమలు అవుతుందని ఓటర్ గుర్తింపు 18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు కల్పించడం రాజకీయపార్టీలను గుర్తించడం రద్దు చేయడం, ఎన్నికలను స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వర్తించే బాధ్యత ఎన్నికల కమిషన్ విధి అని అదేవిధంగా ఈ 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవం గా నిర్వహించడం దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులు ప్రొఫెసర్ జి. రాజమోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే నిజమైన నాంది అని ప్రజాస్వామ్యం ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటుందని ప్రజాస్వామ్యం ద్వారానే ప్రజాప్రతినిధులు ఎన్నుకుంటారని స్విజర్లాండ్ దేశంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ఉందని భారతదేశం పరోక్ష ప్రజాస్వామ్యం అని ప్రజలందరికీ నిజమైన ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. సోమశేఖర్, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు ఓటర్స్‌డే ప్రతిజ్ఞను డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్ చేయించారు.

## పెధారికట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం

### ప్రయాణికుడి మృతి – 9 మందికి గాయాలు




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినారికట్ల పెదారికట్ల రహదారి మధ్యలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు అన్నపురెడ్డి జనార్ధన్‌రెడ్డి (45) అక్కడికక్కడే మృతిచెందగా 9మందికి గాయాలయ్యాయి. కడప జిల్లా మైదుకూరు నుంచి విజయవాడ వెళ్తున్న ట్రావెల్ బస్సు బొలెరో సుబాబుల లోడు లారినీ కొట్టింది. అంతటితో ఆగక అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కనిగిరి ఆర్టీసీ బస్సును ఢీకొంది. ట్రావెల్ బస్సులో ఉన్న జనార్ధన్ రెడ్డి తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. అందులో ఉన్న తొమ్మిది మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. కనిగిరి ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామకోటయ్య కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అంబులెన్స్ వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ శ్రీకాంత్ ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజర య్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులుకు గ్రామాల అభివృద్ధికి, గ్రామాలలోని సర్పంచులను,ఎంపీటీసీలను కలుపు కొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు. పనులు చేసిన బిల్లుల విషయం లో కొంతమంది ప్రజా ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని, ఇది సరైన విధానం కాదని అందర్నీ సమానంగా చూడాలని ఎంపీడీవో రాజ్ కుమార్‌కు సూచించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాలలో ఎంపీటీసీ సర్పంచులను కలుపుకొని మెడికల్ క్యాంపులు నిర్వహించి క్యాన్సరు కిడ్నీ లాంటి వ్యాధులపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వారిని కోరారు. ఎన్ఎస్పి అధికారులు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకేశ్వర స్వామి, బాల త్రిపుర సుందరి దేవి ఆలయాలకు మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు రాష్ట్ర నలుమూలల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొంటారు కనుక నాగార్జున సాగర్ ప్రధాన కాలువపై అదనపు బ్రిడ్జిని నిర్మించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అదేవిధంగా మహాశివరాత్రి ఉత్సవాలకు హాజ రయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎన్ఎస్పి అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, త్రిపురాంతకం సర్పంచ్ పొన్న. వెంకట లక్ష్మి, తాహసిల్దార్ చీరాల కృష్ణమోహన్, ఎంపీడీవో రాజ్ కుమార్ అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మటన్ మంట.. బాయిలర్ భారం.. నాటుకోడి హాట్ ట్రెండ్



**మొదటి పేజీ తరువాయి**

ప్రత్యేక సందర్భాలకో పరిమితమైన నాటుకోడి ఇప్పుడు ప్రతి ఆదివారం వంటల జాబితాలోకి చేరిపోయింది. పట్టణాల్లోనే కాదు, మండల కేంద్రాలు, గ్రామీణ హోట్లలో కూడా నాటుకోడి విక్రయాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం నాటుకోడి కేజీ ధర ప్రాంతాన్ని బట్టి రూ.650 నుంచి రూ.800 వరకు పలుకుతోంది. కొన్ని పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ ఎక్కువగా ఉండడంతో రూ.900 కూడా ఉంది. అయినప్పటికీ కొనుగోలు దారుల సంఖ్య మాత్రం తగ్గడం లేదు. ముందస్తు బుకింగ్ చేసుకుని వచ్చే వినియోగదారులు కూడా పెరుగుతున్నారు. ఆదివారం ఉదయం నుంచే మార్కెట్లలో సందడి కనిపిస్తోంది. నాటు కోళ్ల దుకాణాల ముందు క్యూలు ఏర్పడుతున్నాయి. మధ్యాహ్నం కల్లా స్టాక్ పూర్తవుతున్న పరిస్థితి చాలా చోట్ల కనిపిస్తోంది. దీంతో కొందరు వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. బాయిలర్ చికెన్‌తో పోలిస్తే నాటుకోడి ఆరోగ్యానికి మేలని భావన ప్రజల్లో బలపడుతోంది. సహజంగా పెరిగిన కోడి కావడంతో మందుల వినియోగం తక్కువగా ఉంటుందని, రుచితో పాటు జీర్ణక్రియకు కూడా మంచిదని వినియోగదారులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు కూడా నాటు కోడినే ఇష్టపడుతున్నారని వ్యాపారులు అంటున్నారు. నాటు కోడి వంటల్లో వచ్చే ప్రత్యేక రుచి కూడా డిమాండ్‌కు ప్రధాన కారణంగా మారింది. కూరలు, పులుసులు, సూప్‌లకు నాటు కోడే సరైనదని గృహిణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ వంటకాల కోసం నాటు కోడికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ డిమాండ్‌తో నాటు కోళ్ల పెంపకదారులు, వ్యాపారులకు లాభాలు పెరిగాయని చెబుతున్నారు. 'గతంలో వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే విక్రయాలు ఉండేవి. ఇప్పుడు నాలుగు రోజుల వరకు డిమాండ్ ఉంది' అని వ్యాపార వర్గాలు వెల్లడించాయి. ముందున్న రోజుల్లో మటన్ ధరలు తగ్గే అవకాశాలు కనిపించడం లేదని, బాయిలర్ చికెన్ ధరలు కూడా స్థిరంగా లేవని వ్యాపారులు అంటున్నారు. దీంతో నాటుకోళ్ల డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గ్రామీణ జీవనశైలిలో నాటు కోడికి ఉన్న స్థానం మరోసారి స్పష్టమవుతోంది. గతంలో పండుగలు, అతిథులు వచ్చినప్పుడే వండే నాటుకోడి ఇప్పుడు ఆదివారాల ప్రత్యేక వంటగా మారింది. చాలా గ్రామాల్లో 'ఈ ఆదివారం నాటు కోడి స్పెషల్' అనే మాట సాధారణంగా వినిపిస్తోంది.

**గ్రామాల్లో 'నాటుకోడి స్పెషల్'**

గ్రామాల్లో ఎక్కువ మంది స్వయంగా నాటు కోళ్లను పెంచుకోవడం, లేదా పరిసర గ్రామాల నుంచి తెప్పించుకోవడం జరుగుతోంది. దీంతో పట్టణాల కంటే కొంత తక్కువ ధరలకే నాటుకోడి లభ్యమవుతోంది. అయితే డిమాండ్ పెరగడంతో గ్రామాల్లోనూ ధరలు క్రమంగా పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. బాయిలర్ చికెన్‌తో పోలిస్తే నాటుకోడి ఆరోగ్యానికి మేలని భావన గ్రామీణ ప్రజల్లో బలంగా ఉంది. సహజంగా పెరిగే కోడి కావడంతో మందుల వినియోగం తక్కువగా ఉంటుందని, చిన్నపిల్లలు, వృద్ధులకు కూడా అనుకూలమని గ్రామస్థులు చెబుతున్నారు.

**ఆరోగ్యమే ప్రధాన కారణం**

బాయిలర్ చికెన్‌లో హార్మోన్లు, మందుల వినియోగంపై భయాలు ఉండటంతో చాలా మంది నాటు కోడినే భద్రమైన ఎంపికగా భావిస్తున్నారు. సహజంగా పెరిగిన కోడి కావడంతో జీర్ణక్రియకు మంచిదని, పిల్లలు, వృద్ధులకు కూడా సురక్షితమని వైద్యులు చెబుతుండటంతో ఈ ట్రెండ్ మరింత బలపడుతోంది. నాటు కోడి కూర, పులుసు, ఫ్రై, సూప్ ఏ వంట చేసినా వచ్చే ప్రత్యేకమైన రుచి బాయిలర్ చికెన్‌తో సాధ్యం కాదని వినియోగదారులు అంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ సంప్రదాయ వంటకాల కోసం నాటు కోడికే డిమాండ్ పెరుగుతోంది.

**రాబోయే రోజుల్లో మరింత డిమాండ్**

వేసవి కాలం దగ్గరపడుతున్న కొద్దీ మటన్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బాయిలర్ చికెన్ ధరలు తగ్గే సూచనలు లేకపోవడంతో నాటు కోడి డిమాండ్ ఇంకా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అక్షరం ద్వారానే అభివృద్ధి సాధ్యం



**మొదటి పేజీ తరువాయి** గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో వెయ్యి సైకిళ్లను నియోజకవర్గంలో అందజేశామన్నారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో సుమారు 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాతల సహాయంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేసి నట్లు వెల్లడించారు. మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని ఆయన తెలిపారు.

**మంత్రులందరి సహకారంతో..**

మంత్రులందరి అండదండలతో కోట్లాది నిధులతో అభివృద్ధి, సంక్షేమంతో అద్దంకి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ 11 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి పరిధిలోని సుమారు 2 వేల మంది బాధితులు లబ్ధి పొందారని చెప్పారు. అద్దంకి నియోజవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుతో పాటు సహచర మంత్రులందరికీ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ రవినాయక్, ఎంపీడీవో కుసుమ కుమారి, మస్తాన్‌రావు, ఏఈ మాధవ్, ఎస్సైలు నాగరాజు, పట్టాభి పాల్గొన్నారు.

## కోలలపూడికి మూడు త్రాగునీటి బోర్లు మంజూరు

మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సహకారంతో మార్టూరు మండల ప్రజా పరిషత్ నిధుల నుండి మూడు త్రాగునీటి బోర్లు మంజూరు అయినట్లు సర్పంచ్ ఎం. సతీష్ కుమార్ చెప్పారు. హై స్కూల్ దగ్గర, ఎస్టీ కాలనీ, ఎస్సీకాలనీలో ఈ బోర్లు శనివారం వేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, వ్యవసాయ అధ్యక్షులు తాటి నాగార్జున, ఉప సర్పంచ్ భర్త అరుణ్ కుమారు, సామియేలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ బాలికల వసతిగృహాన్ని పరిశీలించిన కమిషనర్





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంది బాలికలు అందరు బాగా చదువుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లికార్జున తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తో కలసి రేపల్లె మండల కేంద్రం నందు ప్రభుత్వ బి సి సంక్షేమ బాలికల వసతి గృహము ను పరిశీలించారు. ముందుగా వసతి గృహం లోని వంట గదిని ఉన్న కోడి గ్రుడ్లు,కూరగాయలను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారంగా భోజనం హాస్టల్ వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడుతూ వసతి గృహంలో మంచి భోజనం పెడుతున్నారా బెడ్స్, దుప్పట్లు అందరికీ ఉన్నాయని మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయాని ప్రభుత్వం బాలికల చదువు కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని మీరందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని బాలికలకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సంక్షేమ సాధికారత అధికారణీ శివలీలా, వార్డెన్ వనితఅసిస్టెంట్ బి సి సంక్షేమ అధికారి శివనాగేశ్వర్, తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామంలో సూర్య క్యాలెండర్ ను బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిరంతరం ప్రచురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించటంలో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని రాఘవ ఆకాంక్షించారు.



## స్వచ్ఛతతోనే సమగ్రాభివృద్ధి: చైర్మన్ పిచ్చయ్య

కురిచేడు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర - విజన్ 2047 కార్యక్రమంలో భాగంగాశనివారం జీరో గ్యాప్ పారిశుధ్యంలో భాగంగా దరిశి పురపాలక సంఘం పరిధి లోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద గల మరుగుదొడ్లను స్పెషల్ శానిటేషన్ నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుం డా చర్యలు చేపట్టారు. అలాగే కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ 13 వ వార్డు శివరాజ్ నగర్ నందు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా అవగాహన కార్యక్రమం నిర్వహించి మరుగు దొడ్లు లేనటువంటి గృహా ల వారు ఇహ్వాల్.ఐ. హెచ్. హెచ్ ఎల్ పథకం ద్వారా మరు గు దొడ్లు నిర్మాణానికి ప్రభుత్వం వారు 12 వేల నుండి 15 వేల వరకూ ఆర్థిక సహాయం చేస్తారని, ప్రజలు బహిరంగ మల విసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగు దొడ్లు ఉపయో గించాలని మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య తెలియచేశారు. స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు పురపాలక కమీషనర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు చిన్నా,కౌన్సిలర్ శ్రీనాథ్,ప్రజా ప్రతినిధులు, పురపాలకసిబ్బంది, వార్డు ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, బాల బాలికల చేత మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రతిజ్ఞ చేయించారు.

## పేరుబొట్లపాలెం రెవెన్యూ గ్రామానికి పాసు పుస్తకాలు ఎప్పుడు?

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని పేరుంబొట్లపాలెం గ్రామానికి రెవెన్యూ పాస్ పుస్తకాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా పేరును పొట్లపాలెం గ్రామాన్ని రెవిన్యూ వారు ఎంచుకొని రీసర్వే పూర్తి చేసినారు. ఇప్పటికీ రెవెన్యూ పాస్ పుస్తకాలు రైతులకు రాకపోవడంతో రైతులు కొన్ని ఇబ్బందు ఎదుర్కొనవల వస్తుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెడితే తప్ప పాస్ పుస్తకాలు అందే అవకాశాలు లేవని వారు తెలిపారు.

## మహిళలు స్వశక్తితో ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది వీటి ప్రయోజనాలు అందాలి అంటే అన్ని స్థాయిలో మహిళ సమాఖ్యలు బలోపేతం కావాలి అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 10 సంఘాలకు ఒకరి చొప్పున సంఘసభ్యులను ఈనారి సి.ఆర్.పిలుగా గుర్తించి సెర్ప్ అందు బాటులోకి తీసుకొచ్చింది. దీనిలో భాగంగా దోర్నాలలోని ఈ నారి సి.ఆర్.పిలకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ నారి సి.ఆర్.పిలకు నెలలో 8 రోజులు సంఘాలతో పని కల్పించడం జరుగుతుంది ఒక్కో రోజుకి 300లు ప్రకారం వేతనం ఇవ్వడం జరుగుతుంది అని ఎపియం రామయోగయ్య తెలిపారు. ఈ శిక్షణలో ఈ నారి సి.ఆర్.పిలు సిసి నాగయ్య అకౌంటెంట్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

## ప్రతి పల్లెను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎరిక్షన్‌బాబు



పుల్లలచెరువు, మేజర్ అయ్యాంబొట్లపల్లిలో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం పుల్లలచెరువు మేజర్ న్యూస్ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ 2.0' కార్యక్రమం యర్రగొండపాలెం నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతలను భుజాన వేసుకున్న టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం యర్రగొండపాలెం మండలం అయ్యాంబొట్లపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు నాంది పలికారు. పల్లెల్లో మారుతున్న మౌలిక స్వరూపం గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు పాల్గొని అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు పార్టీచి ట్యాల వెంగల రెడ్డి, కార్యకర్తలు, నాయకులు అయ్యాంబొట్లపల్లి గ్రామ టీడీపీ నాయకులు, జనసేన మరియు బీజేపీ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎరిక్షన్ బాబు చొరవతో నిధులు మంజూరు కావడం పట్ల వారు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ రోడ్డు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడతా యని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాసేవకే అంకితం చేసిన పరిటాల రవీంద్ర: గొట్టిపాటి లక్ష్మి



కురిచేడు, మేజర్‌న్యూస్. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన మహానేత, పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన పోరాటయోధుడు మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి డాక్టర్ లక్ష్మి అర్పించారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన రవీంద్ర భౌతికంగా మనకు దూరం అయినా ఆయన పోరా టాలు ఎప్పటికీ గుర్తుంటాయ న్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేదల హక్కులు కాపాడడా నికి నిరంతరం పోరాటం చేశారని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీ కృషితో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పోలేరమ్మ గుడి వద్ద ఎన్నో సంవత్సరాలు నుండి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేక ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లుగొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ దృష్టికి తీసుకు పోగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ట్రాన్సార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే ఎలక్ట్రిసిటీ అధికారులు స్పందించి రామచంద్ర పురం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలేరమ్మ గుడి వద్ద విద్యుత్ ట్రాన్సార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎలక్ట్రిసిటీ రూరల్ ఏఈ వేణుగోపాల్ లైన్ మాన్ రమేష్ రామచంద్రాపురం గ్రామ ప్రజలు పాల్గొని గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్ సాగర్ కి, ఎలక్ట్రికల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ స్థాయి పోటీల్లో సెయింట్ ఆన్స్ విజయం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జూబ్లినేషన్2కె26 సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ మరియు కబాడి పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. 16 జట్లతో జరిగిన వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ పురుషుల జట్టు ఫైనల్స్‌లో తిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్టును ఓడించి విన్నర్స్‌గా నిలిచిందని కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్. రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, రాజారత్నం, జి. మైకేల్, కె. దాని, కె. సాయి కుమార్, నవీన్, ఆదిత్య, దేని వెంకట మణి కుమార్ పాల్గొన్నారు. మహిళల కబాడి జట్టు ఫైనల్స్‌లో తిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలిచి విజేతలుగా నిలిచింది. ఈ జట్టులో కె. అనిత, మానస, బి. ప్రవల్లిక, పి. హరిణి, బి. శృతి, బి. రమ్య, యం. శ్రావణి, టి. శ్రీవిద్య, వై. భూమిక, యం. దేవమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వి. దొర నాగ సాయినాథ్, మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) ఆర్.వి. రమణమూర్తి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.



## ఎం.ఈ.ఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మాదిగ ఉద్యోగుల సంఘం (ఎం.ఈ.ఎఫ్) 2026వ సంవత్సరం నూతన సంవత్సర క్యాలెం దర్శి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ .సత్య ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో కే. జి ఎస్ రాజు చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి విశిష్టత అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఆర్. వస్త్రం నాయక్ పాల్గొని డైరీ ,ప్యాకెట్ క్యాలెండర్ల ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో సిహెచ్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అనే ఒక వ్యవస్థ షెడ్యూల్ క్యాస్ట్ లు అభివృద్ధికి నాంది. ఈ కార్యక్రమంలో ఎం. ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొంత యేసుదాసు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు కేసనపల్లి కోటేశ్వరరావు మాదిగ, అనుపర్తి సైమాన్ మాదిగ , కంభంపాటి జాన్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు యోగే శ్వరరావు మాదిగ, కంభంపాటి జోసెఫ్ మాదిగ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి: జె.డి.ఎ



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు, పసుపుగల్లు, పెద్దఉల్లగల్లు, పులిపాడు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు రబీ 2025- 26లో సాగు చేసిన పంటలను నమోదు చేసే ఈ - పంట ప్రక్రియను పర్యవేక్షించారు. రబీ 2025- 26 పంట కాలంలో పంటలను సాగు చేస్తున్న రైతులందరూ తమ పంటలను ఈ - పంట నందు గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యాన వన శాఖ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం వారు రైతులకు అందించే పథకములకు అర్హులవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.తిరుమలరావు, ఏఈఓ శ్రీకీర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.వీరాంజనేయులు, సువర్చల, విజయ నిర్మల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగా నున్నట్లు ఎఈడి ఎ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ లైన్లు ప్రక్కకు మార్చుటకు, చెట్టు కొమ్మలు తొలగించుటకు, 11కె.వి లైన్ పరిధిలో ఉండే సిఐ ఆఫీసు ఏరియా, శెట్టి గారి బజార్ శివాలయం రోడ్డు, మున్సిపల్ ఆఫీసు, పొదిలి రోడ్డులో రిలయన్స్ స్మార్ట్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపవేయబడునని ఎఈ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## విజయవాడలో ఏపి అమరావతి జేపసి రాష్ట్ర మహాసభ

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఏపి అమరావతి జేఏసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురుష్కరించుకొని ఫిబ్రవరి 5న ఏపి అమరావతి జేపీసీ నాల్గవ రాష్ట్ర మహాసభను విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు జేపీసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక ఏపిఆర్ఎస్ఏ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 5న భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం తరుపున రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌యాదవ్‌లు మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈమహాసభల ద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం మీద ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. తమ కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గం తరపున రాష్ట్ర మహాసభకు వేలాదిగా తరలివచ్చి వారి గొంతుకను వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సంగీతరావు, మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, ఏపిరెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిన్నిక మధుసూదన్, ఆర్ వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, సంఘం నాయకులు కరిమున్నిషా, పద్మావతి, లావణ్య, పోలయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికంగా ఉమ్మడి ప్రకాశం అభివృద్ధికి కృషి

### విద్యుత్తు రంగ పటిష్టత, గ్రామీణ రహదారుల విస్తరణకు ప్రాధాన్యం
### విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని కూకట్లపల్లి సంఘంలో శనివారం ఆయన శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రం నిర్వహణ కాలనీవాసులకు మంచినీటి సౌలభ్యతపై మహిళలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీవాసులను విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 6 వేల కోట్ల వ్యయంతో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని పేర్కొన్నారు. లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ.800 కోట్లతో ఇప్పటివరకు 250 సబ్ స్టేషన్లను నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. మండలంలోని మల్లయ్యపాలెంలో నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం గురించి ఈఈ మస్తాన్రావును అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఏల్చూరు లో మరో విద్యుత్ ఉపకేంద్రం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్ నాటికి జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. గత





ప్రభుత్వం విద్యుత్ శాఖపై రూ. 30 వేల కోట్ల భారం మోపిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ట్రూ డన్ విధానంలో 13 పైసలు తగ్గించిందని స్పష్టం చేశారు. అంతేగాకుండా ఇటీవల ప్రజల మీద భారం పడకుండా డిస్కంలకు రూ. 4 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, విద్యుత్ రంగ పటిష్టత, గ్రామీణ రహదారుల విస్తరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

**భూ సమస్యలపై వినతి**

కూకట్లపల్లి పంచాయతీ పరిధి లోని సంగం వాసులు ఎదుర్కొం టున్న భూ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్నను, తహసీల్దార్ రవి నాయక్ ను ఆదేశించారు. సిపిఎం నేత సిహెచ్ గంగయ్య ఆధ్వర్యంలో తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలపై మంత్రి రవికుమార్‌కు వినతి పత్రాలు అందజేశారు. శాఖ పరంగా ఎదుర్కొంటున్న సమ స్యలు త్వరితగతిన పరిష్కరిస్తే ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకుంటుంది అన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాటల శిక్షణ విజయవంతం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాటల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గానుగపాలెంలోని పిడిడిఏ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ పాటల శిక్షణలో జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి సుమారు 90 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పీడిడిఏ ప్రధాన కార్యదర్శి పావులూరు శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఏ ప్రసాద్ మాట్లాడుతూ పాటలు పిల్లల మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, పాటలు నేర్చుకోవడం వల్ల తాత్విక ఆలోచనలు పెరిగి, మనసుకు ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అలాగే తెలుగు భాషపై పట్టుదల పెరిగి, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం మెరుగవుతాయని వివరించారు. ఈ పాటల శిక్షణ కార్యక్రమం మొత్తం నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా నేతృత్వంలో నిర్వహించారు. పాటల శిక్షణలో ట్రినిటీ స్కూల్ మాంటిసోరి హైస్కూల్, చైతన్య స్కూల్, ప్రజ్ఞా స్కూల్, పేర్నమెట్ట హైస్కూల్, నారాయణ పబ్లిక్ స్కూల్, గవర్నమెంట్ జాబ్స్ హైస్కూల్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ విద్యాసంస్థల్లో నుంచి పాల్గొన్నారు.





ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లా మధు, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, సమతా నాయకులు కొండమ్మ, జిల్లా అధ్యక్షులు చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం బాలోత్సవం-3 పోస్టర్ ఆవిష్కరించిన డిఈవో

ఒంగోలు, మేజర్ న్యూస్: జిల్లాలో పిల్లల సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో నిర్వహించనున్న ప్రకాశం బాలోత్సవం-3 పిల్లల పండు గను ఘనంగా విజయవం తంగా నిర్వహిం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బాలోత్సవానికి సంబంధించిన పాఠశాల బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలలో దాగి ఉన్న కళాత్మక, సాంస్కృతిక, క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు బాలోత్సవం ఎంతో దోహదపడు తుందని తెలిపారు. పాఠశాల విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విడుదల చేసిన వారిలో బాలోత్సవం కోశాధికారి ఎస్.రవి, బాలోత్సవం కల్చరల్ కన్వీనర్ అబ్దుల్ హై, బాలోత్సవం నాయకులు చిన్న స్వామి, వినోద్, నల్లూరి వెంకటేశ్వరావు, ఉమామహేశ్వరరావు ఉన్నారు.



# పరిశుభ్రతతోనే ఆరోగ్యకర జీవితం

**మొదటి పేజీ తరువాయి** ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కూరగాయలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాలు, తృణ ధాన్యాలు, సిరి ధాన్యాలు, పండ్లును క్షేత్రస్థాయిలో అమ్ముకునేలా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో 12లక్షలతో మంజూరైన మినీవ్యాన్‌ను జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగస్వాములై



గ్రామాలను చెత్తరహితంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా మూడో శనివారం ప్రత్యేకమైన థీమ్‌తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలతో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు మద్దిపాడులో జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్‌తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్)పై నిర్వహించిన అవగాహనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, శాసనసభ్యులుతో కలసి గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించి ఇన్ టెక్ వేర్, పంపు హౌస్‌ను పరిశీలించారు.

## రోడ్ల వెంట వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి** అడ్డంకిగా మారిన ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ కె.వెంక టేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, పలువురు కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల చేత స్వచ్ఛాంధ్ర -స్వరాంధ్ర సాధన ప్రతిజ్ఞ చేయించారు.






ఒంగోలులోని ఏకేవికే కాలేజీలో అంధ్రకేసరి విద్యాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన టంగుటూరి ప్రకాశం పంతులు స్మరణలోఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత క్లీన్ అండ్ గ్రీన్ గ్రామంగా తీర్చిదిద్దుదాం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నిజాంపట్నం లో పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి నాయక్ జెడి(ఫిషరీస్) పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సూపరిపాలనకు నిదర్శనం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం అన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కార్యక్రమంలో




రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతినెల 3 వ శనివారం ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాక నిజాంపట్నం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత క్లీన్ అండ్ గ్రీన్ గ్రామం గా తీర్చిదిద్దుకుందాం అంటూ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర గా తీర్చిదిద్దే ఈ మహోత్తర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్. కుమార్ స్వామి, ఏబీఎన్ మస్తాన్ రావు, జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## చక్రాయపాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర.

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ 2 కేవీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల చేత పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో వరూధిని మాట్లాడుతూ బహిరంగ మల మూత్ర విసర్జన ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీ చరణ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులదరూ పాల్గొన్నారు.



## కారంచేడులో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ను నిషేధించాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని డ్రైనేజీ కాలువల్లో చెట్టా చదారాలను వేయరాదని సూచించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేశారు అనంతరం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నాగరాజు మాట్లాడుతూ బాలికల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాలికలు అంటే భారం కాదు భవిష్యత్ కు మరో రూపం సమాజంలో వివక్షతను తగ్గించాలి అక్షర జ్ఞానాన్ని అందించాలి సమాన హక్కులు కల్పించి అన్ని రంగాలలో బాలికలను ప్రోత్సహించాలి అని పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. అనసూయ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా శనివారం సిడిపిఓ అనసూయ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాలలో బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలికలు విద్యను ప్రోత్సహించాలని దీనిలో భాగంగా ప్రభుత్వాలు బేటి బచావో బేటి పడావో ఏడాదిలో బాల్య వివాహాలు ముక్తాభారత్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. మరియు బాలికలకు బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. మరియు అదేవిధంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.



## బాలికలు విద్య ఆరోగ్యం పట్ల అవగాహన

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: బాలికలు విద్య ఆరోగ్యం సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలియజేశారు శనివారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలో బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008 నుండి జాతీయ బాలిక దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. బాలికల పట్ల లింగ వివక్షత లేకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా అంశాలపై బాలికలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సరోజిని,అమల,రాజకుమారి, ధనమని,రెబ్బమ్మ,లక్ష్మి,మాధవి, మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.



## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

కారంచేడు, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కారంచేడు మండలం తిమిడిదపాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ భాగ్యరాజ్ పశువులకు గర్భాశయ పరీక్షలు పేడ పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించారు అనంతరం మేకలకు గొర్రెలకు దూడలకు మెట్ల నివారణ మందులు వేశారు. అనంతరం పశుపోషకులకు పోషక దాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ సేవలను పశు పోషకులకు మరింత చేరువ చేయడానికి ఈనెల 31 వ తారీకు వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. పశువుల కోసం గోకులం షెడ్లు నిర్మాణానికి అందుతున్న సబ్సిడీ రుణాలు మరియు పశు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## దేవాంగపురిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీ మందలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి పరిశుభ్రత ఎంతో కీలకమని, వ్యక్తిగత మరియు సామాజిక శుభ్రతను పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు, గ్రామ పెద్దల సహకారంతో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి, పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో నాయకులు లిసజ్జా రేణుక, సజ్జా సూర్య బాలనందం, పృథ్వి వెంకటేశ్వర్లు, దున్న శేషాలక్ష్మి, చిన్నరావు, బండారు వెంకట సుబ్బారావు, బూసి రామ్ బాబు, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పింజల శైలజా, సచివాలయ, పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్‌కు బదులుగా నిత్యావసరాలు అందజేత

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు చీరాల మండల ప్రజా పరిషత్ పరిధిలోని గవినివారిపాలెం గ్రామపంచాయతీలో స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి వై. విజయ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి వద్ద ఉన్న ప్లాస్టిక్, అట్ట పెట్టెలు, పనికిరాని ఇనుము వస్తువులు స్వచ్ఛ రథానికి అందజేస్తే, వాటి బదులుగానిత్యావసర వస్తువులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహం యథాస్థానంలో ప్రతిష్టించాలి: వైసిపి

బాపట్ల, మేజర్‌న్యూస్: గతంలో సి బి సి రోడ్డు ఉప్పరపాలెం రోడ్డు వైపు ఉన్న మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని యథాస్థానంలో ప్రతిష్టించాలని శనివారం బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు వైఎస్ఆర్సిపి శ్రేణులు వినతి పత్రం అందించారు. సందర్భంగా వైయస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ గతం ప్రభుత్వం హయాంలో రోడ్డు వెడల్పు జరిగే సమయంలో విగ్రహాలు అడ్డుగా రావడంతో వాటిని తొలగించి ప్రక్కన పెట్టడం జరిగింది, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మరల వైయస్సార్ విగ్రహాశీ యధా స్థానంలో పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను పలు మార్ల కోరినట్లు తెలిపారు. ఈ విగ్రహాన్ని అధికారికంగా మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేసి అప్పట్లో పెట్టడం జరిగిందని, ప్రస్తుతం బాపట్ల పట్టణంలో వివిధ కోడళ్లలో విగ్రహ పీఠాల నిర్మాణం జరుగుతుంది కావున మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూడా యధాస్థానంలో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నేడు జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు

కొరిశపాడు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు అద్దంకి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అద్దంకి తహసీల్దార్ శ్రీ చరణ్ తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు సందర్భంగా నూతన ఓటర్లకు ఓటర్ కార్డులు పంపిణీ ఉంటుందన్నారు. సీనియర్ ఓటర్లకు సన్మానం, పట్టణంలో ర్యాలీ, మానవహారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



## బాల్య వివాహాలు వద్దు చదివే ముద్దు

పర్చూర్ మేజర్ న్యూస్. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పర్చూరు లోని బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల 100 రోజుల ప్రచారం, బాల్య వివాహాల అవగాహన కార్యక్రమంలో పర్చూరు సిడిపిఓ సుభద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వద్దు చదివే ముద్దు ఉన్నత చదు వులు చదివి లక్ష్యం సాధన కొరకు కృషి చేయా న్నారు. బాల్య వివాహాల వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాన్నారు. బాలికల పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు అవని సూపర్వైజర్ దీపా దేవి అంగన్వాడి కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: భవిష్యత్ కోసం బాలికలను శక్తివంతం చేయడం ప్రధాన లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మావతి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామంలో బాలిక దినోత్సవం ను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం వారిని ఉన్నత శిఖరాలకు చేరుద్దాం వారి బంగారు భవిష్యత్తుకు అందరం బాటలు వేద్దాం అని తెలిపారు. కార్యక్రమాలు ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పరిశుద్ధ కార్యక్రమాలపై గ్రామపంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న అన్నారు. దానితోపాటు ప్రతి కుటుంబం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే రీతిలో కృషి చేయాలని పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవీంద్ర కుమార్, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, డిప్యూటీ ఎంపీడీవోలు కోటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, ఏపీఎం శోభన్ బాబు, ఏపీవో సత్య కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నో టు డ్రగ్స్ వాక్ థాన్ ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో బాపట్ల పట్టణం జమ్ములపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పట్టణంలోని పబ్లిక్ స్కూల్ వరకు నో టు డ్రగ్స్ వాక్ థాన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ను ముట్టుకోరు, యువత అప్రమత్తంగా ఉంటూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలు కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ రోటరీ సభ్యులు ఇ. హరిబాబు, ఎస్ రమేష్ బాబు, కె. ఉపేంద్ర గుప్త, బుర్లె రామ సుబ్బారావు, కొల్లా శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలి (ఖాసిం), నల్లమల్లి శ్రీనివాసరావు, దేవక సుబ్రహ్మణ్యం, టి మల్లికార్జునరావు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



పర్చూరు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర. కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం పర్చూరు తాసిల్దార్ పి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత. కార్యాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు యార్లగడ్డ శ్రీనివాసరావు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే వేగేశన



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల పిట్లలవానిపాలెం కళాశాల అభివృద్ధి కమిటీ శాశ్వత ఛైర్మన్ మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ శనివారం కళాశాల సందర్శించి DIEO జీకే జుబేర్ సమక్షంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసరాజు , సీతారామరాజు, నరసరాజు మరియు ఇతర ప్రముఖులు కలిసి కళాశాలను సందర్శించారు. కళాశాల సిబ్బందితో కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. రానున్న పరీక్షలలో ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంకల్ప కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యాపరంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ప్రతి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను బాగా పెంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని విషయాల్లో కూడాను సహకారం అందించి వారి అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు. దానితోపాటు సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పైన ఎలాంటి అలసత్వం లేకుండా ఉత్తమకోసం కృషివిద్యార్థులతో కూడాను ప్రత్యేకంగా ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, కె నాగేశ్వరావు మరియు ఇతర అధ్యాపక అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## అందని ద్రాక్షలా ప్రాంతీయ వైద్యశాలలో వైద్యం

- ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో వైద్యం అందని ద్రాక్ష లా ఉందని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్ పేర్కొన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, బీసీ సంక్షేమ సంఘం, బీఎస్పి, మాల మహా నాడు, ఏఐకేఎంఎస్ వంటి పలు ప్రజాసంఘాల నేతలు శనివారం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగుల పట్ల సిబ్బంది, వైద్యులు దురుసుగా మాట్లాడటం పరిపాటిగా మారిందన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు మాట్లాడుతూ ప్రతి చిన్న అనారోగ్య సమస్య కూడా జి జి హెచ్ కి రిఫర్ చేయటం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో డాక్టర్లకు అలవాటుగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితులను మార్పు చేయడానికి ఉన్నతాధికారులు కృషి చేయాలని పలు ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేయగా అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ బాపట్ల మండల అధ్యక్షులు ఏం విల్సన్, కార్యదర్శి బి.లాజరు, సిపిఎం నియోజవర్గ కార్యదర్శి కే శరత్, బీసీ సంక్షేమ సంఘం యువజన పట్టణ ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శీలం రోజన్, నాయకులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు యువకుడికి ఆర్థిక సాయం



బాపట్ల మేజర్‌న్యూస్: యువకుడి చెయ్యి ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం బేతనీకాలనీకి చెందిన లంక భాను ప్రకాష్ చేతికి తీవ్ర గాయమై వైద్యం చేయించుకునేం దుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని బాధితుడికి ఆర్గనైజేషన్ ద్వారా సహకారం అందించాలని స్థానికులు కోరడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో లంక భాను ప్రకాష్ ఆర్థిక సహా యాన్ని అందించామన్నారు. పేదరికంతో ఉన్న డబ్బులతో తల్లిదండ్రులు భాను ప్రకాష్ ను చదివిస్తున్నారని ఇలాంటి సమయంలో చేతికి తీవ్రస్థాయిలో గాయం కావడం ఆర్థిక భారం కావడం బాధాకరమైన విషయం అన్నారు. బాధితుడుకు తమ వంతు సహకారాన్ని అందిం చామని, మరికొందరు దాతలు ముందుకు వచ్చి భాను ప్రకాష్ చేతికి అవసరమైన చికిత్సకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దోబో యిన గోపి, బీమా కోటేశ్వరరావు, బొగ్గవరుపు శివ, కోడిరెక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంటలో నమోదు చేసుకోవాలి: వ్యవసాయ అధికారి



నగరం, మేజర్‌న్యూస్: రబీలో సాగుచేసిన పంటలకు సంబంధించి అన్ని గ్రామాల్లో అపరాలు, మొక్కజొన్న, వేరుశనగ పంటల విస్తీర్ణం సుమారు 15,300 ఎకరాలు సాగుచేయగా, కేవలం 9 వేల ఎకరాలు మాత్రమే ఈ-పంటలో నమోదు చేసుకున్నారని, మిగిలిన రైతులు ఆయా గ్రామాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు చేసికోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల సూచించారు. శనివారం మండల కేంద్రమైన నగరం గ్రామ రైతు సేవ కేంద్రం పరిధిలోని పొలాల్లో ఆమె పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎప్పటికప్పుడు తాజా వ్యవసాయ సూచనలు, వాతావరణం, చీడపీడలు, ధరలపై సమాచారం అందించేందుకు ప్రభు త్వం మొబైల్ అప్లికేషన్ ఎపిఎఐఎంఎస్ 2.0 తీసుకు వచ్చిందని, స్మార్ట్‌ఫోన్ కలిగిన ప్రతి రైతు ఈ అప్లికేషన్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసికొని వ్యవసాయానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి, స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్ బాబు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతురావు కాలనీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూపరి పాలనకు నిదర్శనం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు నిదర్శనకు మార్గం చెత్త నుండి సంపద సృష్టించడం అని తెలిపారు కార్యక్రమంలో డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన నాయకులు విన్నకోట సురేష్, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## వేటపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్

వేటపాలెం మేజర్ న్యూస్: స్వచ్ఛ్ ఆంధ్రస్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండలం వేటపాలెం సెంటర్‌లో 'స్వచ్ఛ రథం'ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ప్లాస్టిక్, ఇనుప, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి చెడు ఇచ్చి మంచిని తీసుకెళ్ళు నినాదంతో చెత్త ఇచ్చిన వారికి వంటింటి అవసరాల వస్తువులు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, డీఎల్పీవో పద్మావతి, జీఎం ఇండస్ట్రీస్ ప్రతినిధి వై. రామకృష్ణ, ప్రత్యేక అధికారి చిట్టిబాబు, పంచాయతీ సెక్రెటరీ సురేంద్ర, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు. రాజకీయ నాయకులు నాసిక వీరభద్రయ్య, కొత్త నాగు, బాలకృష్ణ, పాటు పలువురు స్థానిక నాయకులు హాజరయ్యారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కొరిసపాడు, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని రామా టాకీస్ బజార్లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అద్దంకి పట్టణ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని శ్రీ రామ టాకీస్ బజారు, గీతా మందిరం రోడ్డు, ఆర్ అండ్ బి బంగ్లా, మున్సిపల్ కార్యాలయ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# బాల్య వివాహాల విముక్తి రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మహిళ శిశు సంక్షేమశాఖ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "బాల్య వివాహాల విముక్తి రథం" ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నేను భారతదేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతానంటూ రథంపై జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేశారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని



కలెక్టర్ చెప్పారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈ రథం 20 రోజులు పర్యటించనుందన్నారు. గ్రామాలలో పర్యటిస్తూ బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులను చేద్దాం, బాల్య వివాహాలు అరికడదాం - బాలికలను రక్షిద్దాం అనే నినాదంతో ముం దుకు సాగాలన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, పిఓ కృష్ణ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ కిషోర్, కోఆర్డినేటర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు సమాన హక్కు కల్పనతోనే దేశాభివృద్ధి: సిడిపిఓ ఝాన్సీ

వేటపాలెం, మేజర్న్యూస్: బాలికలకు విద్య, భద్రతతో పాటు సమాన హక్కులు లభించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సిడిపిఓ తిరుమల శెట్టి ఝాన్సీ అన్నారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక అంటే కేవలం కుమార్తె మాత్రమే కాదని, ఆమె ఒక తల్లి, ఒక నాయకురాలు, ఒక ఉపాధ్యాయురాలు, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి అని పేర్కొన్నారు. "ఆడపిల్లను చదివిస్తే ఒక కుటుంబమే కాదు, ఒక దేశమే మారుతుంది" అనే మాటకు ఈ రోజుని కార్యక్రమం సరైన ఉదాహరణ అని తెలిపారు. ప్రతి బాలికను గౌరవిస్తూ, ఆమె కలలను ప్రోత్సహిస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని కోరుతూ బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, బాలికలు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా జరపాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. కోరారు. స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అధికారులతో అక్కడే సమావేశమయ్యారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మార్గం నిర్దేశం చేశారు. జిల్లాలో జరిగే వేడుకలు వైభవంగా ఉండాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, అధికారులు, ప్రజలు, చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణమంతా మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడాలని, అందుకొరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అతిథులు, చిన్నారులకు స్నాక్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రగతిని చాటేలా శకటాలు, స్టాల్స్ ప్రదర్శన ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలికా దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ పోటీలు



వేటపాలెం, మేజర్న్యూస్: జాతీయ బాలికా దినోత్సవం మరియు నో బ్యాగ్ డే సందర్భంగా వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' తరఫున యు. వేణుగోపాల్ విద్యార్థినీ, విద్యార్థులకు బాలికా విద్య ఆవశ్యకతకు సంబంధించి చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ... మనదేశంలో బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు సమా నత్వం గురించి బాలికలకు అవగాహన కల్పించి, ప్రోత్సహించడం కోసం, లింగ ఆధారిత వివక్షను తొలగించడం కోసం భారత ప్రభుత్వం 2008 నుండి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, మరియు బాలిక విద్య యొక్క అవశ్యకతను విద్యార్థినీలకు తెలియజేశారు. డ్రాయింగ్ పోటీల్లో బి. మహేశ్వరి, బి. పూర్ణ షణ్ముఖరెడ్డి, ఆర్. లావణ్య సీనియర్స్ విభాగంలో, నాయుడు నాగ పూజితరెడ్డి, వై. భవ్య, షేక్. సన సాదియా జూనియర్ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. వీరికి జనవరి, 26 గణతంత్రం దినోత్సవం రోజు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెనుమూడి నుంచి మోర్తోట కరకట్టను బాగు చేయాలి

రేపల్లె, మేజర్న్యూస్: భారతదేశంలో దక్షిణ కాశీగా పేరుందిన మోర్తోట ముక్తేశ్వర స్వామి దేవస్థానం కు వెళ్లేందుకు పెనుమూడి నుంచి మోర్తాటి వరకు ఉన్న కరకట్టను ఇరువైపులా శుభ్రం చేసి మొక్కల నాటి భక్తులకు ఆహ్లాద వాతావరణ అందించాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కరకట్టపై ఇరువైపులా చెట్లు పెరగడం వల్ల వాహనదారులకు అనేక ఇబ్బందుల అవుతున్నాయని దేవస్థానం కి వెళ్లేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారని వారందరికీ ప్రశాంతమైన ప్రయాణం ప్రశాంతమైన దర్శనం అందే విధంగా చర్యలు తీసుకొని కరకట్టకు ఇరువైపులా పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటి భక్తులకు ఆహ్లాదాన్ని అందించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కొడాలి ఆనంద్ సుజాత శ్రావణ సంధ్య దేవయాని విజయలక్ష్మి ఆదిలక్ష్మి అంజలి సరస్వతి తాజ్ తదితరులు ఉన్నారు.

## ధర్మాత్ముడు డాక్టర్ ధర్మానందరావు



ఇంకొల్లు, మేజర్న్యూస్: ఇంకొల్లు ప్రాంతంలో ఆరు దశాబ్ధాల పాటు వైద్య సేవలందించిన డాక్టర్ కొడాలి ధర్మానందరావు ఇంకొల్లు పరిసర ప్రాంత ప్రజలకు ధర్మాత్ముడని రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ కొనియాడారు. కృష్ణనగర్‌లో జరిగిన కొడాలి ధర్మానం దరావు సంస్మరణ సభకు ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానందరావు వైద్య, విద్య, సామాజిక సేవలు మరవలేనివన్నారు. తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తూ, పేదలకు వైద్య సేవలందించిన ధర్మానం దరావు ధన్యులన్నారు. రొటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అధ్యక్షులు బలగం కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇంకొల్లులో నాగార్జున నర్సింగ్ హోం ను 1966 లో స్థాపించి ఐదు దశాబ్దాల పాటు వైద్యం చేయడంతో పరిసర గ్రామాల ప్రజల నోట్లో నాలుకగా మారారన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ కు ప్రథామ అధ్యక్షులుగా చేసిన ధర్మానందరావు జూనియర్, డిగ్రీ కాలేజీల యాజమాన్య కమిటి ఉపాధ్యక్షులుగా పని చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని సోమేపల్లి రామమోహన రావు అన్నారు. సంస్మరణ సభలో షేక్ బాబు, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, కొణికి సొసైటి అధ్యక్షులు బి. సుబ్బారావు, జెట్టి స్వామి, వీరగంధం ఆంజనే యులు, వి.రాఘవరాజు, కుమార్తె లత, భవాని, నాగేంద్రం, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




## కళాశాలలో ఓటర్ల దినోత్సవపై అవగాహన

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. డి నిరంజన్ బాబు మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రతి ఓటు విలువైనదని కావున యువత చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే రాజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులలో ఓటు నమోదు పై అవగాహన పెంచడం ముఖ్య లక్ష్యమని , నైతిక విలువలు కలిగిన నాయకులను ఎన్నుకోవడంలో యువత పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పౌర బాధ్యతపై చైతన్యం పెరుగుతుందని తెలిపారు. అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులు ఓటు హక్కు బాధ్యత పై ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు వివిధ విభాగపు అధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్‌పై వర్క్‌షాప్

బాపట్ల, మేజర్న్యూస్:బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (IIC) ఆధ్వర్యంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతకోసం ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, I4.0 టూల్స్ అనే అంశంపై శనివారం ఒకరోజు వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఆవిష్కర్తలు, ఔత్సాహిక విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (AI) ఇండస్ట్రీ 4.0 టూల్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా పవన్ పుసులూరి, సీనియర్ కన్సల్టెంట్ డేటా AI,USA VŸäÈÂsÕ, AI, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ ఇండస్ట్రీ 4.0 అంశాలపై సమగ్ర అవగాహన కలిగించే ఉపన్యాసం ఇచ్చారు. వాస్తవ ప్రపంచ పరిశ్రమలు వ్యాపారాల్లో ఈ సాంకేతికతల వినియోగాన్ని ఉదాహరణలతో వివరించారు. ఆవిష్కర్తలు ఎంట్రప్రెన్యూర్లు ఈ టూల్స్‌ను ఎలా ఉపయోగించి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చో కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఇన్నోవేషన్‌లో ఆసక్తి ఉన్న వారు పెద్ద సంఖ్యలో పాల్గొని, రిసోర్స్ పర్సన్‌తో పరస్పర చర్చలో చురుకుగా పాల్గొన్నారు.



## మునగ ఉత్పత్తుల పరిశ్రమల స్థాపనకు కృషి

బాపట్ల, మేజర్న్యూస్: అత్యధిక పోషక విలువలున్న మునగ ఆహార పంటగా నేడు భారతదేశమంతటా విస్తరిస్తున్నదని, ఆరోగ్య పరిరక్షణా ఔషధంగా కూడా విస్తృత ప్రచారం పొందుతుందని, ఈ తరుణంలో మునగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై వ్యవసాయ విద్యార్థులు దృష్టి పెడితే ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం లభిస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి.సబ్ ప్లాన్ 2025-26 లో భాగంగా శనివారం ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మునగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మునగ అనేక వ్యాపారాలకు అవకాశమిస్తుందని, ఉత్పత్తుల ద్వారా పరిశ్రమలను నెలకొల్పే మంచి పరిస్థితులు నెలకొన్నాయని, విద్యార్థులు ఈ పరిశ్రమల స్థాపన పట్ల ఆసక్తి చూపాలని,ఆసక్తే వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. తమిళ నాడుకు చెందిన మొరింగా ప్రామిస్ వెల్ నెస్ వ్యవస్థాపకుడైన రంజిత్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని మునగ పారిశ్రామిక ఉత్పత్తుల వలన ఉండే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజెప్పి మునగ పరిశ్రమల స్థాపన పట్ల చైతన్యపరిచారు. కార్యక్రమంలో డా. లక్ష్మి మాధురి, డా.జి. స్నేహలీల, డా. సి. హెచ్. హేమంత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# మార్కాపురం జిల్లా అభివృద్ధిపై నిర్లక్ష్యం: కదిరి బాబురావు

కనిగిరి, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం కంటే ఆ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమని వైఎస్సార్‌సీపీ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. శనివారం కనిగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా ఇప్పటికీ వెనుకబడిన స్థితిలోనే ఉందని చెప్పారు. గతంలో ప్రకాశం జిల్లాకు జరిగినట్లే, తగిన అభివృద్ధి చర్యలు చేపట్టకపోతే మార్కాపురం జిల్లా కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా మెట్టప్రాంతమని, వర్షాధారిత వ్యవసాయంపై రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు. తాగునీరు, సాగునీటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫల



మైందని విమర్శించారు. జిల్లా అభివృద్ధికి కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు 16 నెలల్లో పూర్తి చేయడం సాధ్యమా అని ప్రశ్నించిన కదిరి బాబురావు, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పనులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. అప్పట్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు. అమరావతిలో భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని కోరారు. ఇంకా మిగిలిన కాలంలో అయినా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కదిరి బాబురావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, కదిరి రమణయ్య, బొట్టు శ్రీను, మార్తల రామిరెడ్డి, ముత్యల ప్రతాప్, షేక్ షరీఫ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: సిఐ

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రాజేష్ కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాల ను పరిశుభ్రంగాను ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని, స్టేషన్ ప్రాంగణంలో పరిశుభ్రత పట్ల తమ అంకితభావాన్ని చాటారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: తహసీల్దార్



పంగులూరు, మేజర్ న్యూస్: పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం ద్వారా రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల తహసీల్దార్ పి సింగారావు అన్నారు. శనివారం మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. పిల్లలకు వడ్డిస్తున్న భోజన పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందజేస్తున్న భోజనాన్ని నాణ్యత లోపాలు లేకుండా పిల్లలకు అందించాలని సూచించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, ఎంఈఓ వీరాంజనేయులు, పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, ఏవో సుబ్బారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు ఉన్నారు.

## చురుగ్గా సాగుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులు

కొరిశపాడు మేజర్ న్యూస్: స్థానిక మేదరమెట్లలోని మిద్దెల డొంకలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్మాణపనులు చురుగ్గా సాగుతున్నట్లు ఆలయ ధర్మకర్త వడ్లమూడి సురేంద్రబాబు తెలిపారు గ్రామస్తుల సహకారంతో ఇప్పటికే దుర్గాదేవి మల్లేశ్వర స్వామి వారి దేవాలయాలు నిర్మాణం పూర్తి అయినట్లు మే 5వ తేదీన నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించేందుకు వేద పండితులు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు మండల ప్రజలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్లో సైన్స్ ఉపాధ్యాయుడి మృతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలం,శ్రీశైలం ఘాట్ రోడ్ లో చింతల గిరిజన గ్రామం సమీపంలో కొండను బైకు ఢీకొనడంతో దోర్నాల నుండి చింతల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆంథోని దోర్నాల నుండిబైక్ పై వెళుతూ, బైక్ అదుపు తప్పి కొండను ఢీకొనడంతో సైన్స్ ఉపాధ్యాయుడు ఆంథోనీ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు బేస్తవారిపేట గ్రామానికి చెందిన వ్యక్తి. సమాచారం అందుకున్నదోర్నాల ఎస్ఐ పోలు రాజు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భుజంగేశ్వరస్వామి భూమి ఆక్రమణపై వినతి



పామూరు, మేజర్‌న్యూస్:పామూరు – నెల్లూరు హైవేలో ఉన్న భుజంగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సర్వే నెం.439/5లోని 1.97 ఎకరాల భూమిలో నరసింహులు అనే వ్యక్తి అక్రమంగా పెన్సింగ్ వేసి ఆక్రమించు కోవడంపై అధికారులు స్పందించారు. కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోటోను అక్రమ పెన్సింగ్‌కు ఫోటోను వాడుతూ పేరు దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు చేపట్టి సమస్యను తక్షణమే పరిష్కరించడానికి దేవస్థాన కార్య నిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు ఎస్ఐ అనూక్‌కు వినతిపత్రం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు అక్రమ పెన్సింగ్‌ను, అక్కడ పెట్టిన ఎమ్మెల్యే ఉగ్ర ఫోటోను తొలగించారు. గతంలో అధికారులు భూహద్దులు నిర్ణయించినా లెక్క చేయకుండా ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.



## మానవత్వంగా నిలిచిన డాక్టర్ మల్లికార్జునరెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ఆకలి ముందు పదవులు, హోదాలు పనికిరావని మానవత్వమే అసలైన మతమని నిరూపిస్తున్నారు రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ అధినేత, ఎముకలు–కీళ్ల వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి. పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం నిర్వహించిన అన్నదానం పేదలు, దినసరి కూలీలు, ఉపాధి కోల్పోయిన కుటుంబాలు పాల్గొన్నారు. రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబోటిక్స్ సహకారంతో అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రోజంతా కష్టపడ్డా కూడా ఆకలితో పడుకునే వాళ్లు మన చుట్టూనే ఉన్నారని వారి కడుపు నిండితే తనకు దక్కే ఆనందమే అసలైన సంపద అని పేర్కొన్నారు. ఆకలితో ఎవ్వరూ ఉండ కూడదన్న లక్ష్యంతో ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అన్నదానం కొనసాగిస్తామని తెలిపారు.

## పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పారిశుధ్య విప్లవంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులు, పాఠశాలలు బహిరంగ ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని వార్డులలో ప్రజలు, మహిళలు, యువతతో కలిసి అధికారులు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని, పారిశుధ్యం పట్ల బాధ్యత గా ఉంటామని అందరూ ప్రమాణం చేశారు. విద్యార్థులే రేపటి పౌరులనే ఉద్దేశంతో పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ మారుతీరావు పాల్గొని మాట్లాడుతూ పట్టణాన్ని రోగ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ఎస్ఎస్ఏ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, వీరిశెట్టి సురేష్, నగర పంచాయతీ ఉద్యోగ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణ స్థలం కోసం స్పందించిన మంత్రి

### గొట్టిపాటి సమావేశంలోనే అధికారులకు ఆదేశాలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కూకట్లపల్లి ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం స్థలం కేటాయించాల్సిందిగా గ్రామస్తులు చేసిన విజ్ఞప్తికి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సత్వరం స్పందించారు. విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాఠశాల ఇరుకైన స్థలంలో ఉండటం, గ్రామస్తులు పాఠశాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని సిఫార్సు చేయటంతో సమావేశంలోనే ఉన్న అద్దంకి ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తాసిల్దార్ రవి నాయక్‌కు స్థల పరిశీలన చేయాల్సిందిగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. స్పందించిన ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న తాసిల్దార్ రవి నాయక్‌తో కలిసి కూకట్లపల్లి గ్రామంలోని సర్వే నెం.249, 250లోని భూమిని సందర్శించారు.సదరు భూమి సర్వే నిర్వహించి సంబంధిత అధికారులకు వివరాలు అందజేస్తామని గ్రామస్తులకు తెలియజేశారు.



## తెలంగాణ మంత్రి కోమటిరెడ్డిని కలిసిన కదిరి పార్థసారథి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మండలంలోని కదిరిబాబురావు విద్యా సంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్ నగరంలో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కోమటిరెడ్డిని పార్థసారథి కలిసి పలు విషయాలను చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసినవారిలో కదిరిపార్థసారథి వెంట లాయర్ నారాయణ, టి.వాసు, పలువురు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం: ఏపి ఈగల్ చీఫ్ రవికృష్ణ

సూర్యప్రతినిధి, బాపట్ల

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో శనశనివారం నిర్వహించిన "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఈగల్ చీఫ్, ఐజిపి అకే రవికృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఈగల్ ఎస్పీ మహేశ్వరరాజు పాల్గొన్నారు. బాపట్ల టౌన్ అంబేద్కర్ సెంటర్ నుండి విద్యార్థులతో వాకథాన్ ను ఎస్పీ ప్రారంభించారు. ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు వాకథాన్ సాగింది. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి రవికృష్ణ మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ను ముట్టుకోరు అనే కీ క్యాంపెయిన్ రాష్ట్రం అంతట ఈగల్ వ్యవస్థ చేపడుతుందని తెలిపారు. యువతి





యువకులు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. గంజాయిని నిరోధించడంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని దక్కించుకుందని ఎస్పీ ఉమామహేశ్వర్ వివరించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారు సైంటిస్టులు, డాక్టర్లు, న్యాయమూర్తులు, లాయర్లు, ఐపీఎస్ అధికారులు, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ప్రతి తల్లిదండ్రులు, గురువులు ఆకాంక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమము లో బాపట్ల ఏఎస్పీ గోగినేని రామాంజనేయులు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనసేన కన్వీనర్ శివనారాయణ, రమేష్ హాస్పిటల్ తరుపు హెచ్ ఆర్ భారత్, ఫౌండర్ సమంత, కోఆర్డినేటర్ నరేష్, ఈగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



## రూ.50 వేలు విలువ గలిగిన సామగ్రి వితరణ

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని పీఎంశ్రీ జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాల కు సత్యాజ్ఞానం ట్రస్ట్, వారు రూ 50000 ల విలువగలి గిన పుస్తకాలు మరియు వాటిని పెట్టుకొనుటకు పెద్ద షెల్ఫ్ డొనేట్ చేసి వున్నారు.అదే విధముగా కీర్తిశేషులు సత్య జ్ఞానం ప్రసూనాంబ పేరుమీద మా పాఠశాల లొ చదువుతున్న 6,7,8,9,10 తరగతులలో ప్రథమస్థానం, ద్వితీయస్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.10 వ తరగతి మొదటి స్థానంకు రూ 15000లు,రెండవస్థానం రూ 10000లు,9 తరగతివారికి రూ 3000లు,రూ 2000 లు,8 వ తరగతి వారికి రూ 3000 లు,రూ 2000లు,7వ తరగతి వారికి రూ 3000లు,రూ 2000లు,6 వ తరగతి వారికి రూ 3000లు,రూ 2000 ల చొప్పున బహుమతులు అందచేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ రాయలు ను ప్రధానోపాధ్యాయులు కే బదరినారాయణ,లైబ్రరీ ఇన్ ఛార్జ్ శాంతిశ్రీ,ఎస్ఎంసి ఛైర్మన్ విజయబాబు,ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.



## స్వచ్ఛ రథం ప్రారంభం

కర్లపాలెం, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం వాహనాన్ని బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జెడ్పిటీసి వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బాజీ , కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు వసంత రెడ్డి ,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీదేవి ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మా రహదారికి సిసి రోడ్లు నిర్మించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామంలో గత 4 దశాబ్దాల కాలం నుండి మా కుటుంబాలతో నివాసముంటూ జీవిస్తున్న మాకు ఇప్పటి వరకు మా ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించలేదు అంటూ మండల కేంద్రమైన నిజాంపట్నం లైన్స్ క్లబ్ కాలనీ ప్రాంతవాసులు శనివారం నిజాంపట్నం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణుడు కలిసి గ్రామంలోనే నెలకొన్న ప్రధాన సమస్యలు పై తెలియజేశారు. గత 40 సంవత్సరాల నుండి నిజాంపట్నం లైన్స్ క్లబ్ ప్రాంతంలో లయన్స్ క్లబ్ సంస్థ వారు మాకు పక్కా భవనాలు నిర్మించి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు ఆ గృహాలలో నివాసముటున్న ఇప్పటివరకు మా ప్రాంత వాసులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించ లేదన్నారు. వర్షాలు వచ్చినప్పుడు నీరు నిలిచి అంటు రోగాలు తో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా రహదారులకు సిసి రోడ్లు నిర్మించాలని వారు బొమ్మిడి రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు స్పందించిన రామకృష్ణ మీ సమస్యలన్నీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్తానని వారి ఆదేశాల అనుగుణంగా త్వరలో సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. బొమ్మిడిని కలిసిన వారిలో పందర బోయిన రాధ, హనుమంతురా వు, బాలకృష్ణ, సుబ్బారావు, ప్రాంతవాసులు ఉన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పర్చూరు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మండలంలోని నూతలపాడు గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న పర్చూరు ఎంపీడీవో ప్రద్యున్న కుమార్ గ్రామములోని వీధులను పరిసరాలను పరిశీలించి పరిశుద్ధ కార్మికులు ప్రజాప్రతినిధులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి వీధులను శుభ్రపరిచి ప్రజల చేత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రత్యేక అధికారి. లవన్న మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉంటుందని పరిసరాలు. అశుభ్రత వలన దోమల అభివృద్ధితోపాటు. ప్రజలు అనేక వ్యాధులకు గురువుతారని. కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా నిలువచేసి పంచాయతీ వాహనం వీధుల్లోకి వచ్చినప్పుడు వాహనంలో వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పెషాలిటీ వెల్నెస్ సెంటర్‌గా అప్ గ్రేడ్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బుద్దాం గ్రామంలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ ( ప్రభుత్వ యునాని వైద్యశాల ) ఆయుష్ స్పెషాలిటీ వెల్నెస్ సెంటర్ గా ఆఫ్ గ్రేడ్ అయ్యిందని డాక్టర్ రోషన్ జగన్ అరా తెలిపారు . వైద్యశాలకు స్వచ్ఛంద్ర మిషన్ కింద మరుగు దొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మజాతి,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ పద్మావతి వైద్యశాల సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణ పనులను,వైద్యశాలకు వచ్చిన మందులు,పంచకర్మ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరేంద్ర,మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరు పాఠశాలలో నమూనా పంచాయతీ ఎన్నికలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా "గ్రామ అభివృద్ధికి మొదటి అడుగుబిఓటు ప్రజాస్వామ్యానికి పునాది"అంటూ పాఠశాలలో మాక్ ఎలక్షన్ కార్యక్రమం ను జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని భట్టిప్రోలు మండలం లోని వెల్లటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ మాక్ ఎలక్షన్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించటం జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓటరు నమోదు, నామినేషన్ ప్రక్రియ,ప్రచారం, పోలింగ్,బ్యాలెట్ ద్వారా ఓటు వేయడం,ఓట్ల లెక్కింపు వంటి ఎన్నికల ప్రక్రియలను ప్రత్యక్షంగా అనుభవించారు.దీని ద్వారా ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు స్పష్టంగా అవగాహన చేసుకున్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి మురళి మోహన్, పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు. మాక్ ఎన్నికలలో వి.మనోజ్ గ్రామ సర్పంచిగా గెలుపొందాడని,వైస్ సర్పంచ్ గా పి ప్రమీల విజయం సాధించారనీ తెలిపారు.



## బాల్య వివాహాలపై అవగాహన

కర్లపాలెం, మేజర్ న్యూస్: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కర్లపాలెం హైస్కూల్ లో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల హక్కులు,బాల్య వివాహాలు, లింగ వివక్షత,న్యూట్రీషన్ ,బాలికల భవిషత్ గురించి మండల విద్యాశాఖాధికారి మనోరంజని, సూపర్వైజర్ ఎం.నాగమల్లేశ్వరి వివరించారు.ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థునులు ప్రతిజ్ఞ చేశారు.

## ఆడపిల్లలు మన ఆస్తి: ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పవన్‌కుమార్



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ఆడపిల్లలు భారం అనుకునే ఆలోచన తీరును తల్లిదండ్రులు మార్చుకోవాలని ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ పవన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చుండూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బాలికల సంరక్షణ అంశం పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో సివిల్ జడ్జ్ పవన్ కుమార్ మాట్లాడుతూ మగ పిల్లల కంటే ఆడపిల్లలు తల్లిదండ్రులను చక్కగా చూసుకుంటారన్నారు.బాలికలు అనేక రకాలుగా వేధింపులకు గురవుతున్నారని వీటిపై ఫిర్యాదు చేసేందుకు నిర్దిష్టంగా ఓ హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసి సులభంగా గుర్తుపెట్టుకునేలా దానిని ప్రతి పాఠశాలలో కాలేజి గదులలో ఉంచే విధంగా చర్యలు చేసుకోవాలన్నారు. సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలికలకు విద్యను అందించడం జాతివి సాధికారత వైపు నడిపించడమే అవుతుందన్నారు.సీఐ ఆనందరావు మాట్లాడుతూ బాలికల భద్రత కేవలం తల్లిదండ్రుల ప్రభుత్వ బాధ్యతలే కాకుండా సమాజంలో ప్రతి మనిషి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజారావు,ఎంపీడీవో సుదీప, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా చీరాల ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత మనందరి బాధ్యత అని తెలిపారు. డ్రైవర్లు రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, భద్రతకు ప్రతీకగా నిలిచిన ఆర్టీసీ సంస్థ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. డ్రైవర్లుకండక్టర్ల సమన్వయంతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం. కుమారి డిప్యూటీ సూపరింటెండెం ట్,జి.వి. రావు, ట్రాఫిక్ సూపరింటెండెంట్ డి. కుమారి డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో ఉచిత వై ఫైవ్ సదుపాయం

### ప్రారంభించిన ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్యచౌదరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయంలో ఉచిత వై ఫైవ్ ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి ప్రారంభించారు. గ్రంథాలయానికి వచ్చే స్టూడెంట్స్‌కు పాఠకులకు ఉచితంగా వై ఫైవ్‌ని అందించాలని ముఖ్యఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. సంపూర్ణ కాళహస్తి కాళహస్తి ఫౌండేషన్ వారు ఉచిత వై ఫైవ్‌ని అందిస్తున్నారు. నేటి నుండి విద్యార్థులకు ఉచిత వై ఫైవ్ అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, జీవి శివారెడ్డ గ్రంథాలయ కార్యదర్శి, సంపూర్ణ కాళహస్తి, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రరీ, అభివృద్ధి కమిటీ సభ్యులు, కొత్తపల్లి సోనీ బోను దుర్గ, చల్లా నాగేశ్వరమ్మ, డాక్టర్ మధురశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యం విజయవంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 16వ ఓటర్స్ డే ప్లేడ్జి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్. నిర్మలమని ముఖ్య అతిథిగా ఉపన్యాసం చేస్తూ భారతదేశంలో ఎన్నికల సంఘము రాజ్యాంగం కల్పించిన స్వయం ప్రతిపత్తి సంస్థ అని ఎన్నికల సంఘం ద్వారానే ఓటింగ్ విధానము అమలు అవుతుందని ఓటర్ గుర్తింపు 18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు కల్పించడం రాజకీయపార్టీలను గుర్తించడం రద్దు చేయడం, ఎన్నికలను స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వర్తించే బాధ్యత ఎన్నికల కమిషన్ విధి అని అదేవిధంగా ఈ 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవం గా నిర్వహించడం దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులు ప్రొఫెసర్ జి. రాజమోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే నిజమైన నాంది అని ప్రజాస్వామ్యం ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటుందని ప్రజాస్వామ్యం ద్వారానే ప్రజాప్రతినిధులు ఎన్నుకుంటారని స్విజర్లాండ్ దేశంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ఉందని భారతదేశం పరోక్ష ప్రజాస్వామ్యం అని ప్రజలందరికీ నిజమైన ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. సోమశేఖర్, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు ఓటర్స్‌డే ప్రతిజ్ఞను డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్ చేయించారు.

## పెధారికట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం

### ప్రయాణికుడి మృతి - 9 మందికి గాయాలు




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినారికట్ల పెదారికట్ల రహదారి మధ్యలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు అన్నపురెడ్డి జనార్ధన్‌రెడ్డి (45) అక్కడికక్కడే మృతిచెందగా 9మందికి గాయాలయ్యాయి. కడప జిల్లా మైదుకూరు నుంచి విజయవాడ వెళ్తున్న ట్రావెల్ బస్సు బొలెరో సుబాబుల లోడు లారినీ కొట్టింది. అంతటితో ఆగక అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కనిగిరి ఆర్టీసీ బస్సును ఢీకొంది. ట్రావెల్ బస్సులో ఉన్న జనార్ధన్ రెడ్డి తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. అందులో ఉన్న తొమ్మిది మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. కనిగిరి ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామకోటయ్య కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అంబులెన్స్ వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ శ్రీకాంత్ ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 2027లో వెలుగొండ నీరందిస్తా: ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: 2027లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి మండలానికి నీరు అందిస్తానని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ రథం ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ కాలేజీని పూర్తి చేసి తరగతులు ప్రారంభిస్తామన్నారు. మండల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని రూ. 14కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. వ్యవసాయ రంగానికి బలాన్ని కల్పించేందుకు రైతులు గోకులం షెడ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల రవాణా సౌకర్యం కోసం పామూరు నుంచి మార్కాపురం జిల్లాకు బస్సులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, షేక్. గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి, జగదాభి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి అండగా దాతలు: రూ.1.70 లక్షలు సాయం



పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన పగడాల వెంకటరమణమ్మ మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న పలువురు దాతలు మానవత్వంతో స్పందించారు. ఆమె వైద్య చికిత్స నిమిత్తం సేకరించిన రూ. 1,70,000 చెక్కును శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న వెంకటరమణమ్మ పరిస్థితిని చూసి చలించిన ఎన్నారై బత్తుల వెంకట రామకృష్ణారెడ్డి, ఏపీ ఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఉడుముల పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి తదితరులు విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తాని గుండాల మధుసూదన్ రెడ్డి, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి, మువ్వా వెంకటరెడ్డి, ఉడుముల వెంకటేశ్వర రెడ్డి, తోట తిరుపతయ్య, అన్నపురెడ్డి ముసలారెడ్డి, ఆవులరెడ్డి, చిలకల రమణారెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. సేకరించిన మొత్తం రూ. 1,70,000చెక్కును బాధితురాలి భర్త తిరుపతయ్య కు ఎన్నారై బత్తుల వెంకట రామకృష్ణారెడ్డి, ఉడుముల పిచ్చి రెడ్డి, ఉడుముల జగన్మోహన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం తమ బాధ్యతని, బాధితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దాతృత్వాన్ని స్థానికులు మరియు బాధితురాలి కుటుంబ సభ్యులు కొనియాడారు.

# ఒంగోలులోనే ట్రిపుల్ ఐటి కొనసాగించాల్సిందే

### విద్యార్థి, ప్రజా సంఘాల సమావేశంలో నేతలు డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోనే త్రిబుల్ ఐటీ కొనసాగించాలని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కోరారు. విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీవో హోం విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, ఒంగోలు త్రిబుల్ ఐటీ మార్చాలని చూస్తే ఒప్పుకునేది లేదని అది ప్రకాశం జిల్లా అయితే ఒంగోలు అయితేనే విద్యార్థులకు ఉద్యోగస్తులకు అందుబాటులో ఉంటుందని కొన్న కొంతమంది రాజకీయ స్వార్థాల కోసం త్రిబుల్ ఐటీని కనిగిరి బల్లి పల్లి మార్చటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యార్థిలకు ఉద్యోగస్తులకు ఎప్పుడూ అండగా ఉంటామని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదికంగా తెలిపారు. రాయపాటి జగదీష్ మాట్లాడుతూ త్రిబుల్ ఐటీ ఒంగోలులో ఉంచే విధంగా మా పోరాటానికి ముందుండి నడిపించాలని, ఒంగోలు త్రిబుల్ ఐటీ ఒంగోలు నుంచి ప్రజా ప్రతినిధులు ఇళ్లను ముట్టడిస్తామని, అవసరమైతే లోకేష్ ఇంటికి పాదయాత్ర చేస్తామని అన్నారు. ఎన్నో పోరాటాల త్రిబుల్ ఐటీ సాధించుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కొమ్ము రాజీవ్, విద్యార్థి జేఏసీ నగర అధ్యక్షులు సూర్య ప్రకాష్ కృష్ణ, జిల్లా ప్రధాన వైసిపి నాయకులు గోపి బీసీ సంఘం నాయకులు నరేష్, కార్యదర్శి బెంజిమెన్ ఈస్టర్, జాన్సన్, నారాయణ తదితర ఏ సందీప్ భరత్ రమేష్ జార్జ్ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 102 మంది విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక రామ్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా శిద్దా సుధాకర్ ధర్మపత్ని జయ భారతీ లక్ష్మి చేతుల మీదగా 102 మంది విద్యార్థులకు ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శిద్దా సుధాకర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి. తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శివాజీ, నరసింహారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చల్లా రాధ, వైస్ చైర్మన్ కే సంజీవరావు, కో ఆప్షన్ సభ్యులు గంగాధర్, ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎం తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## చెన్నైలో నారాలోకేష్ జన్మదిన వేడుకలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి చెన్నై నగరంలో మండలానికి చెందిన టీడీపీ జనసేన బిజెపి కూటమి నాయకులు మండల టిడిపి యువనేత ఆవుల వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి పంచుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఘనవిజయం సాధించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కీలకపాత్ర వహించిన యువసారధి, మంత్రి నారాలోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే





అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గ్రామాలలో పరిశుభ్రత ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ మంత్రి వేమూరి శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామ సెంటర్‌లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన "స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర"ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ రథం ను జెండా ఊపి ప్రారంభించి, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ రథం అనేది గ్రామాల లో ఉత్పత్తి అయ్యే ముఖ్యంగా పొడి వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన శానిటేషన్ వాహనం. పూర్వ కాలంలో ఉన్న వస్తువుల మార్పిడి విధానాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు.గ్రామస్థులు తమ ఇళ్లలోనే చెత్తను తడిపొడి గా వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకునేలా ప్రోత్సహించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.గ్రామాలలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అమృతలూరు గ్రామ సెంటర్‌లోని స్వర్గీయపరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగాఆయన విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.ఈ అమృత లూరు మండల పరిధిలోని కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బట్టల ఫంక్షన్‌కి హాజరైన మాజీ మంత్రి మేరుగ

యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి లోని పల్లె పోగు రవి నూతన గృహప్రవేశం మరియు వారి కుమారులు బట్టల ఫంక్షన్ను హాజరైన మాజీ మంత్రివర్యులు వేరుగా నాగార్జున, మరియు బాపట్ల జిల్లా మాజీ పార్లమెంటు ఎంపీ నందిగాం సురేష్, ఈ కార్యక్రమంలో మార్టూరు మండల కన్వీనర్ జంపాని వీరయ్య చౌదరి, స్టేట్ జాయింట్ సెక్రెటరీ పాలెపోగు రాంబాబు, పర్చూరు నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు గరినపూడి రవి చంద్, ద్రోణాల గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్య రావు, నూకతోటి శామ్యూల్, గొట్టిపాటి ఆనందు, అట్లూరి సుగంధరావ్, మోషే నాయక్, జంపని వెంకటేశ్వర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోండి: మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం పథకాన్ని మండలంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో స్వచ్ఛ రథాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామాలలోని వ్యర్థాలను తొలగించేందుకు, ప్లాస్టిక్ రహిత గ్రామ సీమలను తయారు చేసేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని రూపొందించింది అన్నారు. తాము వేసిన వ్యర్థాలకు సరిపడా నిత్యవసర సరుకులు కానీ, సొమ్మును కానీ ఈ స్వచ్ఛ రథం శోధకుడు అందచేస్తారన్నారు. ఎంపీడీవో కుసుమకుమారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి ఒక రోజు స్వచ్ఛ రథం వస్తుందని, పచ్చదనం, పరిశుభ్రం, పల్లె ప్రగతికి బాటలు వేస్తాయని, నిరుపయోగమైన వ్యర్థాలను తొలగించే స్వచ్ఛరథం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## రజకులపై జరిగే దాడులను ఖండించాలి: వెంకట్రావు

కురిచేడు, మేజర్‌న్యూస్: రజకులపై జరిగే దాడులను ఖండించాలని శనివారం మండల కేంద్రమైన కురిచేడులో రజకుల సమావేశంలో చాకిరేవు మన రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుమర్తి వెంకట్రావు ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో పామూరు మండలంలో జరిగిన చీమలదిన్నె మహర్షి పై జరిగిన దాడులను ఖండిస్తూ సమాజంలో అన్ని జాతులు కులాలు సమానమని రాజ్యాంగం ఇచ్చిన సమానత్వపు హక్కును ఉల్లంఘించకూడదని తెలుసుకోవాలని అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే అది సమాజం అని ఎక్కువ తక్కువలు చూపకూడదని ఆయన తెలిపారు. దాడిలో పాల్గొన్న నిందితులకు సరైన చర్యలు తీసుకోవాలని మరలా ఇలాంటి సంఘటనలు జరగాలంటే భయపడాలని ఆయన తెలిపారు. అవసరమైతే ఎంత దూరమైనా రజక సంఘాల వారు బాధితులకు అండగా ఉంటూ ప్రభుత్వంకు తమ కు జరిగిన సంఘటనను తెలియపరిచి న్యాయం జరిగేదాకా పోరాడుతుంటారని తెలియజేశారు. అందుకే ప్రతి ఒక్కరూ సంఘటితంగా కలిసిక ట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఈ యనతోపాటు రజక సామాజిక వర్గం వారు పాల్గొన్నారు.

## బాలికల చదువు భావితరాలకు వెలుగు




కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ బాలిక దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ హసీనా అధ్యక్షతన బాలికలకు బాల్య వివాహ నివారణ, విద్యపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజంలో బాలికల ఎదుర్కొంటున్న లింగ వివక్ష, చైల్డ్ మ్యారేజ్, విద్య, ఆరోగ్యం, మరియు పోషకాహార లోపం వంటి సమస్యలపై అవగాహన కలిగించారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006, విద్య హక్కు చట్టపై అవగాహన కలిగించారు.ఐసిడిఎస్ సిడిపిఓ సరోజిని, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100, వన్ నేషన్ వన్ నెంబర్ 112, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ నెంబర్15100 పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పార్వతి, సుమతి, మల్లేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా ఏలూరి జన్మదిన వేడుకలు



పర్చూరు మేజర్ న్యూస్: జనవరి 26 పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదిన సందర్భంగా. ఏలూరి క్యాంపు కార్యాలయంలో, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ నోవా అగ్రి గ్రూప్స్. గ్రీన్ పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం. ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో ఫ్లెక్సీలు. ఏర్పాటుచేసి. గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నాయకులు కార్యకర్తలు సిద్ధమవుతున్నారు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు నాయకులు కార్యకర్తలు పనులలో నిమగ్నమైపోయారు.

## మీర్జాపేటలో పారిశుద్ధ్యంపై అవగాహన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోనిగ్రామస్తులందరూ పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారానే ఆరోగ్యవంతమైన గ్రామాన్ని నిర్మించుకోగ లమని తర్లుపాడు మండల అభివృద్ధి అధి కారిణి ఒంగోలు అన్నమ్మ పేర్కొన్నారు. శనివారం మీర్జాపేట గ్రామపంచాయతీ లో జరిగిన పారిశుద్ధ్య అవగాహన కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమెగ్రామప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తడి-పొడి చెత్త వేరు చేయాలి. ప్రతి ఇంట్లోనూ తడిచెత్తను,పొడిచెత్తనువేరువేరుగా ఉంచి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని కోరారు. గ్రామంలో ఇంకా మరుగుదొడ్లు లేనివారు వెంటనే వాటిని నిర్మించుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాళంగి శ్రీను, ప్రధానోపాధ్యాయులు పిన్నిక శ్రీహరిచక్రవర్తి, వెల్ఫేర్అసిస్టెంట్, హర్షవర్ధన్, సచివాలయసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని భట్టిప్రోలు సెక్టార్ సూపర్వైజర్ సునీత అన్నారు.శనివారం పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ బాలికా దినోత్సవం వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ చట్టాలను గురించి బాలికలకే కాకుండా కూడా బాలురకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మీరు లేకుంటే ప్రపంచం కూడా ఎలా అసాధ్యమో బాలికలు లేకుంటే సమాజం మనుగడ అసాధ్యమన్నారు.బాలికలకు విద్యను అందించడం జాతిని సాధికారత వైపు నడిపించడమే అవుతుందన్నారు. బాలికల భద్రత కేవలం తల్లిదండ్రులు ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని సమాజంలో ప్రతి మనిషి బాధ్యత అన్నారు. బాలికలకు విద్య ఉపాధి ఆరోగ్యం తదితర విషయాల్లో ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.బాలికల సంరక్షణపై గ్రామంలో అంగన్వాడీలు బాలికలు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,బాలికలు పాల్గొన్నారు.

## బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



చిన్నగంజాం, మేజర్ న్యూస్: బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని బాలురుతో పాటు సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఎంపీడీవో కె. ధనలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సులోచన రాణి మాట్లాడుతూ బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బేటి బచావో-బేటీ పఢావో, పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం గురించి వివరించారు. చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ చరణ్ మాట్లాడుతూ ,బాలికలు శారీరకంగా దృఢంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి అజయ్ బాబు మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపుపిల్లలు బడిలోనే ఉండాలని తెలియజేశారు. చిన్నగంజాం మండలం తెలు గుదేశం పార్టీ అధ్యక్షుడు పోద వీరయ్య మాట్లాడుతూ, బాల్య వివాహాలు జరగకుండా మన వంతు కృషి చేద్దామని, బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దామని ఈ సందర్భ ంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమ ంలో సిసి స్వామి, పి ఓ ఐ సి సుప్రియ, సోషల్ వర్కర్ రాము, సూపర్వైజర్లు వాణిశ్రీ, సుమలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సంచాలకులుగా ఎం.విజయనిర్మల



**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.విజయనిర్మల బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ఎస్ ఎస్ డి సి జనరల్ మేనేజర్ గా విజయవాడలో పనిచేస్తున్న ఆమెను బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు విజయనిర్మల జిల్లాలో శనివారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఆ శాఖ కార్యాలయ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# రథసప్తమికి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయాన్ని శనివారం జిల్లా ఎస్పీ సందర్శి ంచారు. మహోత్సవాల్లో భాగంగా రథసప్తమి సంద ర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవానికి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు



రానున్న నేపథ్యంలో సుమారు 350 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు పోలీస్ వారికి సహకరించి, వారి సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనంతరం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రథోత్సవం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో దేవాలయ పరిసరాలు, రథం వద్ద, ప్రధాన రహదారులు మరియు ప్రవేశ–నిష్క్రమణ మార్గాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తతతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వైపాలెం సీఐ అజయ్‌కుమార్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, కంభం సీఐ మల్లికార్జునరావు, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, త్రిపురాంతకం సీఐ అస్సాం, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌కు పరిష్కారం స్వచ్ఛ రథం: ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: ఇంట్లో పనికిరాని వ్యర్థాలే స్వచ్ఛ గ్రామాలకు బాట అని ప్లాస్టిక్‌కు శాశ్వత పరిష్కారం స్వచ్ఛ రథమే అని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్నంలోని మేజర్ పంచాయతీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్వచ్ఛ రథాన్ని శనివారం సాయంత్రం పంచాయతీ కార్యాలయ ఆవరణలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్?తో పాటు ఇతర పనికిరాని వ్యర్థాలను సేకరించి వాటికి బదులుగా నిత్యావసర వస్తువులు అందించే వినూత్న పథకమే స్వచ్ఛ రథం అని తెలిపారు. ప్రజలు అందజేసే వ్యర్థాలను



తూకం వేసి వాటి విలువ ఆధారంగా నిత్యావసర సరుకులు ఇతర ఉపయోగకర వస్తువులను స్వచ్ఛ రథం ద్వారా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా పరిశుభ్రంగా మార్చవచ్చని స్వచ్ఛత ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. స్వచ్ఛ రథం ప్రజల్లో అవగాహన పెంచడమే కాకుండా వ్యర్థాల నిర్వహణకు కొత్త దిశను చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, సర్పంచి రాగమ్మ, ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, షేక్. గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి, జగదాభి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఇంట్లో పనికిరాని వాటిని బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా "స్వచ్ఛ రథం" ద్వారా సేకరిస్తారని ఎంపీడీవో కే రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి మం డల పరిషత్ కార్యాలయంలో "స్వచ్ఛ రథం" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో కే రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామాలలో వ్యర్థములు ప్రతి ఒక్కరు ఇంటి బయట వేయకుండా ఒకచోట ఉంచి ఈ "స్వచ్ఛ రథం" మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు మీ వద్ద నున్న వస్తువులు ఇచ్చి మీకు కావలసినవి సరుకులు ప్రభుత్వము వారు నిర్ణయించిన ధరకు పొందవచ్చు అనగా ప్లాస్టిక్ పేపర్స్ లోహములు గాజు,పాత బట్టలు ఈ వేస్ట్ మొదలుగున్నవి మీ వద్ద నున్న ఇచ్చి మీకు కావలసిన 12 రకములు ( కొబ్బరి నూనె,సర్ఫ్ ప్యాకెట్, గోదుమపిండి, మినపప్పు, కందిపప్పు కంఫర్ట్, లేస్ ప్యాకెట్, టూత్ పేస్ట్, షాంపో, బ్రష్, పెన్స్, పెన్సిల్స్ సరుకులు పొందవచ్చును. ఈ కార్యక్రమంలో తహసీల్దారు బ్రహ్మయ్య, టిడిపి నాయకులు మన్నం ప్రసాదు, టీడీపీ మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, చీమకుర్తి సహకార సంఘం అధ్యక్షులు పూనాటి వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి వజ్జా శ్రీనివాసరావు, డిప్యూటీ యం,పి.డి.ఓ, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగి జయప్రకాష్ (జె.పి.),పంచాయతీ కార్యదర్శులు మరియు మహిళా సంఘాలు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ల అవగాహనా సదస్సు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభు త్వ డిగ్రీ కళాశాల నందు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వ ర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఓటర్ల అవగాహన సదస్సు శనివారం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అతి పెద్ద ప్రజా స్వామ్య దేశమని,ప్రజాస్వామ్యం ఓటు అనే పునాదిపై ఆధారపడి ఉందని దానిని పరిరక్షించుకోవాల్సిన అవ సరం అందరిమీద ఆధారపడి ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యత గురించి వివరించి,ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య పరి రక్షణకు విద్యార్థులు పాటుపడాలని సూచించారు. కళాశాల రాజనీతి విభాగం అధ్యాపకులు ఏ.మునిశంకర స్వామి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన వయోజను లందరూ తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని, రాజ్యాంగపరంగా లభించిన ఓటు హక్కు గురించి వివ రించారు. విద్యార్థులందరూ మీ గ్రామాల్లో నిరక్షరాస్యు లచేత కూడా ఓటరుగా నమోదు చేయించి సక్రమ పద్ధ తిలో ఓటు హక్కును వినియోగించుకోనేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సి పాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా కారు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది .పొదిలి వైపు నుండి కనిగిరి వైపుకు వస్తున్న ఇన్నోవా కారు డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పొదిలి మండలం పోతవరం గ్రామానికి చెందిన పుల్లగూరల శ్రీకాంత్ (26) బైక్‌తో పాటుగా రోడ్డుపై పడి తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే క్రమంలో మృతి చెందినట్లు మృతుని తండ్రి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనిగిరి ఎస్‌హెచ్ఓ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## సర్వేలను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్ళపాడు, వేములపాడు, చిలకపాడు గ్రామాల్లో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను డిప్యూటీ ఎంపీడీవో జి.రవికుమార్ పరిశీలిం చారు. ఆయా సర్వేలను త్వరగా పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి మరింతగా సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీ అభివృద్ధి అధికారులు ఎన్.కాశమ్మ, కె.ఈశ్వర్ రెడ్డి, కె.ఫణి కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత : ఎంపీడీవో

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా మండల పరిషత్ ఆవరణలో అందరూ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల పరిషత్ అభి వృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పర్యావరణ పరిశుభ్రత, స్వచ్ఛతా అవగాహన పెంపొందించేందుకు రూపొందించారని స్వచ్ఛ రాష్ట్రం నిర్మాణం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ – సింగిల్–యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేసి, పర్యావరణ పరిరక్షణ పెంచడం మండలంలో జరగాలని అన్నారు చెత్త తొలగింపు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, స్థానిక స్థాయిలో క్లీనప్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## వెలుగొండ ప్రాజెక్టును వ్యవసాయం సీజన్ నాటికి పూర్తి చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైతు సంఘం గిద్దలూరు ఏరియా సమావేశం ఈరోజు స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం నందు ఎం.చంద్రపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.సోమయ్య పాల్గొని మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్ట్ జీవనాధారం అని ఈ ప్రాజెక్టును అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా చూసుకుంటున్నాయా తప్ప ప్రాజెక్టును పూర్తి చేయటం లేదని అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తయితే గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ పనులు ఉంటాయని అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు రేపు జరగబోవు బడ్జెట్లో దాదాపు 3 వేల కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో రైతు సంఘంగా ఆందోళన చేస్తామని అన్నారు. ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు సంఘాల జాతీయ ఆందోళనలో రైతులు ఆయా గ్రామాలలో రైతాంగ సమస్యలపై ఆందోళనలో పాల్గొనాలని అన్నారు.అనంతరం గిద్దలూరు ఏరియా రైతు సంఘం నూతన కన్వీన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా వి.రామకృష్ణ, కో కన్వీనర్‌గా ఎం.చంద్రపాల్, కమిటీ సభ్యులుగా రవి చంద్రారెడ్డి, శివాజీ, యేసేబు, సిహెచ్ కోటిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జరిమానా

కొరిశపాడు, మేజర్‌న్యూస్: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురు నిందితులను అద్దంకి కోర్టుకు హాజరు పరచగా నలుగురికి జరిమానా విధించినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు ఒకరికి 8000 ఒకరికి 7000 మరొకరికి 5000 ఒకరికి 3000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.